మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 18.05.2026 | సంపుటి : 01 | సంచిక : 132 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 18.05.2026 | Volume : 01 | Issue : 132 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

## పట్టణ ప్రాంతాల్లో
# ఇందిరమ్మ ఇళ్లు



## పేదల నివాస ప్రాంతాలకు సమీపంలోనే...

**హైదరాబాద్ :** పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లను పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇవ్వనున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. ఇళ్ల పథకం కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం రెండు నెలలుగా వేచిచూస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో ఉండని వారికి రద్దు చేసి అర్హులైన ఇతరులకు కేటాయించనున్నట్లు తెలిపారు. సవరించిన భూముల విలువలు ఈ నెలాఖరు నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టంచేశారు.కేంద్రం నుంచి స్పందన లేదు : గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, కేంద్ర ఆర్థిక శాఖ సాయం భూముల విలువలు పెంపు అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం రెండు నెలలుగా ఎదురుచూస్తున్నామని మంత్రి తెలిపారు. పలుమార్లు కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినా స్పందన రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఒక్కో ఇంటికి సుమారు లక్షా 13 వేల రూపాయల వాటా రావాల్సి ఉందన్నారు. కేంద్రం మీద నమ్మకంతో లబ్ధిదారులకు లక్షా 60 వేల రూపాయల ఫైనల్ బిల్ పెండింగులో పెట్టినట్లు చెప్పారు. అయితే మరో 20 రోజులు ఎదురుచూసి కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా ఇచ్చిన మాట ప్రకారం 5 లక్షల రూపాయలు చెల్లిస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టంచేశారురాష్ట్రంలో తొలివిడతలో మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటి వరకు మిగతా 2లో...

## శాంతి ఒప్పందం కుదరకపోతే
# గడ్డుకాలం తప్పదు

- ఇరాన్‌పై వైమానిక దాడుల పునరుద్ధరణపై అమెరికా సమాలోచనలు
- శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్
- చర్చలకు అమెరికా సుముఖంగా ఉన్నా, వారిపై అపనమ్మకం ఉందన్న ఇరాన్
- హర్మూజ్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా నౌకాదళం మోహరింపు




**అమెరికా :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇది తుఫాను ముందున్న ప్రశాంతత' అనే వ్యాఖ్యతో కూడిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రాన్ని ఆయన పంచుకున్నారు. ఇరాన్‌పై మళ్లీ వైమానిక దాడులు ప్రారంభించే అంశంపై ట్రంప్ మిగతా 2లో...

## తెలుగు రాష్ట్రాల్లో
# నిప్పుల వర్షమే!

**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**

- 45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
- ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన
- వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మిగతా 2లో...




# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

- రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు
- కమల్ సీఎం అయితే అసూయపడతా
- స్టాలిన్ నాకు మంచి మిత్రుడు
- పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని
- రాజకీయాలతో సంబంధం లేదు




# టాపర్లు అబ్బాయిలు

- ఇంజినీరింగ్ 73.36 శాతం
- అగ్రికల్చర్ ఫార్మసీలో 86.27 శాతం అర్హత
- వారం రోజుల్లో కౌన్సెలింగ్ షెడ్యూల్
- ఇంజినీరింగ్ మొదటి ర్యాంకర్ అమ్మాయి
- అగ్రికల్చర్, ఫార్మసీలో టాపర్ అబ్బాయి
- -ఎప్ సెట్-2026 ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవ రావు




# ఎబోలా వైరస్ కలకలం

- హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్‌ఓ
- కాంగోలో 88 మంది మృతి
- మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు



# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

- కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**హైదరాబాద్:** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీన గర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో...

## నాలుగు కేటగిరీలుగా
# తెలంగాణ ఉద్యమకారులు



- తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు
- కేశవరావు నేతృత్వంలో సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ
- ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం
- రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ
- జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి మిగతా 2లో...



## ఏపీలో జూన్ 12 నుంచి
# కొత్త పింఛన్లు

- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు
- కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు
- వితంతువులకు కొత్తగా పెన్షన్లు
- త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

**ఆంధ్రప్రదేశ్ :** రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. మిగతా 2లో...

# ఎబోలా వైరస్ కలకలం

**హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ**

**కాంగోలో 88 మంది మృతి**

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

**కాంగో:** ప్రాణాంతక ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశం కాంగోలో మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోగ్య సంక్షోభాన్ని అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఆదివారం ప్రకటించింది. ఈ రకం వైరస్‌కు టీకా అందుబాటులో లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.కాగా, అత్యంత వేగంగా వ్యాపించే ఎబోలా వైరస్ కారణంగా కాంగోలో 88 మంది మరణించారు. మరో 336 మందికి ఎబోలా వైరస్ సోకిందని ఆఫ్రికాలోనే అతిపెద్ద ప్రజారోగ్య కేంద్రం సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) శనివారం తెలిపింది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. బండిబుగ్యో ఎబోలా వైరస్ రకం వల్ల సంభవించిన ఈ వ్యాప్తి అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఎబోలా కేసుల సంఖ్య, వ్యాప్తి వాస్తవ పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది. ఈ క్రమంలో అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇది అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం రెండో అత్యున్నత హెచ్చరిక స్థాయి.

**కాంగోలో ఆందోళనకరంగా వైరస్ వ్యాప్తి : డబ్ల్యూహెచ్ఓ**

ఎబోలా సంక్రమించిన వ్యక్తుల వాస్తవ సంఖ్య, భౌగోళిక వ్యాప్తికి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఎబోలా వైరస్ వల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా, కాంగో పొరుగు దేశాలకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**కాంగో హెల్త్ మినిస్టర్ ఏమన్నారంటే?**

తమ దేశంలో ఎబోలా వైరస్ వ్యాప్తిపై కాంగో ఆరోగ్య మంత్రి శామ్యూల్ రోజర్ కంబా స్పందించారు. బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్ లేదన్నారు. ఈ వైరస్ వ్యాప్తికి నిర్దిష్ట చికిత్స లేదని చెప్పారు. ఈ వైరస్ సోకిన మొదటి రోగి ఒక నర్సు అని తెలిపారు. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలోని ఒక ఆరోగ్య కేంద్రానికి ఎబోలా లక్షణాలతో వచ్చారని వెల్లడించారు. ఈ వ్యాధి సోకితే జ్వరం, రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఖ.

ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందడాన్ని అత్యంత ఆందోళనకరంగా వైద్య సహాయక బృందం డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఎబోలా కేసులు నమోదవ్వడం, మరణాలు అత్యంత ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన ఇటూరి ప్రాంతానికి వైద్య, సహాయక సిబ్బందిని తరలిస్తోంది.

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

మరోవైపు, వైద్య అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం ఎబోలా వైరస్ సోకితే మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వ్యాధి సోకిన వారిలో మరణాల రేటు 50 శాతం వరకు చేరవచ్చని అంచనా వేశారు. 2007లో తొలిసారిగా ఈ స్ట్రెయిన్‌ను గుర్తించారని చెప్పారు. కాంగోకు పొరుగున ఉన్న ఉగాండాలోని ఓ వ్యక్తిని ఈ వైరస్ తొలిసారి బలిగొందని వెల్లడించారు. 1976లో గుర్తించిన జైర్ రకం ఎబోలా వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించారు.

**50 ఏండ్లల్లో 15వేల మంది మృతి**

ఎబోలా వైరస్ వల్ల ఆఫ్రికాలో గత 50 ఏండ్లల్లో సుమారు 15,000 మంది చనిపోయారు. ఈ వైరస్ సోకి గతేడాది ఆగస్టులో మధ్య ఆఫ్రికాలో 34 మంది మరణించారు. 2018- 2020 మధ్య కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెంది దాదాపు 2,300 మంది చనిపోయారు. కాగా, గబ్బిలాల నుంచి మనషులకు ఈ ఎబోలా వ్యాధి వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యానికి కారణమవుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

**రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు**

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా



సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు.

ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదు

మొదటిపేజీ తరువాయి

తన ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో ఆయన తన ట్రేడ్‌మార్క్ 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' టోపీతో ఒక అమెరికన్ నేవీ అడ్మిరల్‌తో కలిసి యుద్ధ నౌకపై నిలబడి ఉన్నారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రం, మెరుపులతో కూడిన వాతావరణం, వెనుక వైపున ఇరాన్ యుద్ధ నౌకలు కనిపించడం వంటివి టెహ్రాన్‌కు ప్రత్యక్ష హెచ్చరికలు పంపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోస్ట్ ద్వారా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

ఇదే సమయంలో, ఇరాన్ విషయంలో ట్రంప్ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోందని 'న్యూయార్క్ టైమ్స్' కథనం వెల్లడించింది. దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టేందుకు



అవసరమైన ప్రణాళికలపై ట్రంప్ సహాయకులు చర్చిస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఇటీవలే ఒక ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్ "త్వరలో శాంతి ఒప్పందం జరగకపోతే ఇరాన్‌కు చాలా గడ్డుకాలం తప్పదు. ఒప్పందం చేసుకోవడం వారి ప్రయోజనాలకే మంచిది" అని వ్యాఖ్యానించారు.

మరోవైపు, కొత్తగా చర్చలు జరపడానికి ట్రంప్ సుముఖంగా ఉన్నట్టు తమకు సంకేతాలు అందాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. అయితే, వాషింగ్టన్ ఉద్దేశాలపై తమకు తీవ్ర 'అపనమ్మకం' ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ కూడా తమ 14-సూత్రాల శాంతి ప్రణాళికకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏవీ ఫలించవని హెచ్చరించారు.

గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని దాదాపు 20 శాతం చమురు వాణిజ్యం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ ప్రాంతంలో అమెరికా తన నౌకాదళాన్ని బలంగా మోహరించింది. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయనే ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

# రెండ్రోజుల్లో రెండు సార్లు సీఎన్జీ ధర పెంపు

**వాహనదారులపై ఇంధన భారం -ఇటీవల రూ.2 పెంపు..మళ్లీ ఇప్పుడు రూపాయి పెంపు**

**న్యూఢిల్లీ**

వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్యుడికి సీఎన్జీ కంపెనీలు మరో గట్టి షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం దేశీయంగా సీఎన్జీ ధరలను మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో పెను భారం పడినట్లైంది. తాజాగా కేజీ సీఎన్జీపై మరో రూపాయి చొప్పున ధరను పెంచారు. ఈ పెంపుతో అటు సొంత వాహనదారులు, ఇటు ఆటో, క్యాబ్ డ్రైవర్ల బడ్జెట్ తలకిందులైంది. గడిచిన 48 గంటల్లోనే సిఎన్జి ధరలు పెరగడం ఇది రెండోసారి. అంతకు ముందు మే 15న చమురు కంపెనీలు సీఎన్జీ ధర కిలో రూ.2 మేర పెంచాయి. కేవలం మూడు రోజుల




వ్యవధిలోనే సీఎన్జీ వాహనదారులపై మొత్తంగా మూడు రూపాయల అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో రాజధాని ఢిల్లీలో సీఎన్జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. ముంబయిలోని 84.09కి చేరింది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా-గజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదు కాగా.. హైదరాబాద్‌లో అత్యధికంగా రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హార్మూజ్ జలసంధిలో విధించిన ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్ల రవాణా నిలిచిపోయింది. ఈ పరిణామాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు భారీగా పెరగడంతో, దేశీయంగానూ ఇంధన ధరలను పెంచడం అనివార్యమైంది. నిరంతరం పెరుగుతున్న ఈ ధరలు సామాన్య, మధ్యతరగతి వాహనదారుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ,డీజిల్ లీటర్ పై మూడు రూపాయలు కేంద్రం అదనంగా పెంచేసింది.

## ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

మొదటిపేజీ తరువాయి

ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.

గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

మొదటిపేజీ తరువాయి

ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## బండి సంజయ్‌నుబర్తరఫ్ చేయాలి

మొదటిపేజీ తరువాయి

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు.రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

మొదటిపేజీ తరువాయి

సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది.సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

**యూనిట్-3లో ఎగసిపడిన మంటలు**

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# కేయూ పీజీ దూరవిద్య విద్యార్థుల అరిగోస




**రాయికల్; మే 17 (ప్రజావాణి):**కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగంలో 2023 సంవత్సరంలో పీజీ కోర్సుల్లో అడ్మిషన్ తీసుకున్న వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఆవేదన చెందుతు న్నారు. అడ్మిషన్ తీసుకుని మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం ఒక్క సెమిస్టర్ పరీక్ష మాత్రమే నిర్వహించారు.ఆ ఫలితాలు వచ్చి కూడా 18 నెలలు కావస్తున్నా,మిగిలిన మూడు సెమిస్టర్ల పరీక్షలు నిర్వహించడంలో యూనివర్సిటీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని,దీనివల్ల పీజీ అర్హతతో వచ్చే జేఎల్,పీజీటీ, కేంద్రీయ విద్యాలయం,జవహర్ నవోదయ విద్యాలయ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కోల్పోతున్నామని ఆందోళన చెందుతున్నారు.ఇతర విశ్వవిద్యాలయాల దూరవిద్య విద్యార్థులు పీజీ పూర్తి చేసి ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు సాధిస్తుంటే, కేయూ దూరవిద్య విద్యార్థులు మాత్రం అడ్మిషన్‌తోనే ఆగిపోయే దుస్థితి నెలకొందని మనోవేదన వ్యక్తం చేస్తున్నారు.గొప్ప ఘన చరిత్ర కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య పరీక్షలు నిర్వహించకపోవడం పట్ల విద్యార్థులు ఎందుకు ఈ యూనివర్సిటీలో అడ్మిన్స్ తీసుకున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫీజులు వసూలు చేసి మూడేళ్లుగా పరీక్షలు నిర్వహించకపోవడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమే దీనికి నిదర్శనమని అన్నారు.పెండింగ్‌లో ఉన్న 3 సెమిస్టర్ల పరీక్షల షెడ్యూల్‌ను వారం రోజుల్లో ప్రకటించి,3 నెలల్లో అన్ని పరీక్షలు పూర్తి చేసి ఫలితాలు విడుదల చేయాలని,జాప్యానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికైనా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్,రిజిస్ట్రార్, ఎస్డీఎల్సీఈ డైరెక్టర్ వెంటనే స్పందించి స్పెషల్ డ్రైవ్ ద్వారా పరీక్షలు నిర్వహించకపోతే యూనివర్సిటీ ముందర బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దూరవిద్య పీజీ అభ్యాసకులు హెచ్చరించారు.

# అక్రమ ఇసుక , పశువుల రవాణాపై ఉక్కుపాదం

- 41 మందిపై బైండోవర్ కేసులు
- బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్



**బూర్గంపాడు/ మన ప్రజావాణి /ప్రతినిధి/ ఆదివారం,మే. 17,** అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, మరియు అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బూర్గంపాడు ఎస్ఐ మేడాప్రసాద్ హెచ్చరించారు. మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా తో పాటు అక్రమ గోవుల రవాణా కు పాల్పడుతున్న 41 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని రెండు అక్రమ ఇసుక ర్యాంపుల ద్వారా అక్రమ ఇసుక తరలిస్తున్న 8 మందిపై బైండవర్ కేసులు నమోదైనట్లు తెలిపారు. మరి కొంతమందిని సోమవారం బైండోవర్ చేయనున్నట్లు వా × వెల్లడించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులతో పాటు బైండోవర్ చేస్తామని వా × అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కోట్టే వారిని ఉపేక్షించేది లేదని ఎస్ఐ మేడ ప్రసాద్ అన్నారు. అక్రమ రవాణా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బడిబాటకు హాజరయ్యే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు ఇవ్వాలి

- ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంటా!, నాన్ వెకేషన్ డిపార్ట్మెంటా! అధికారులు స్పష్టత ఇవ్వాలి.
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 17):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా? లేదా నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా? అనే అనుమానం ఉపాధ్యాయుల్లో వ్యక్తం అవుతున్నందున వెంటనే దీనిపై తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ స్పష్టత ఇవ్వాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు పాఠశాలలకు సమ్మర్ వెకేషన్ ఇవ్వడం జరిగింది. అందువలన ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ పరిధిలోకి వస్తున్నందున వీరికి వేరే డిపార్ట్మెంట్ లో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే విధంగా 24 అదనపు సంపాదిత సెలవులు ఇవ్వరు. సమ్మర్ వెకేషన్ లో తెలంగాణ విద్యాశాఖ ఉపాధ్యాయులను బడిబాట పేరుతో విధులకు హాజరవ్వమని సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం. విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులు వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా? లేదా నాన్ వెకేషన్ డిపార్ట్మెంట్ లోకి వస్తారా అనే అవగాహన లేకపోవడం విచారకరం. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. సమ్మర్ వెకేషన్ లో ఉపాధ్యాయులు వారి యొక్క వ్యక్తిగత అవసరాలకు టూర్లు, పనులు పెట్టుకొని ఉంటారు. కానీ ఈ విధంగా బడిబాట కార్యక్రమానికి హాజరవ్వాలని విద్యాశాఖ అధికారులు సర్క్యులర్ జారీ చేసి ఉపాధ్యాయులను ఇబ్బందుల గురి చేయడం సరైనది కాదని, బడిబాట కార్యక్రమంలో పాల్గొంటున్న ఉపాధ్యాయులందరికీ సంపాదిత సెలవులు మంజూరి చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జిల్లాలో అత్యధిక హాజరు శాతం సాధించిన కన్నాల విద్యార్థికి ఘన సన్మానం




**మంథని నియోజక వర్గం, మే 17, ప్రజావాణి:**జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో అత్యధిక హాజరు శాతం నమోదు చేసిన మంథని మండలం కన్నాల జెడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి పిట్టల విక్రమ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పెద్దపల్లి ఐడీఓసీ కలెక్టరేట్‌లో నిర్వహించారు .ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోట శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, మండల విద్యాశాఖాధికారి డి. లక్ష్మి, సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, హెచ్ఎం హరిప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని విక్రమ్‌ను శాలువాతో సత్కరించి మెమొంటో అందించారు.ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ నిరంతర హాజరు విజయానికి దారి చూపుతుందని తెలిపాడు. అతని క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శమని అతిథులు కొనియాడారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కి రాష్ట్రస్థాయి బహుమతి

- అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం




**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి మే 17:** నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గువ్వలగూడెం గ్రామానికి చెందిన పాలిశెట్టి నేహ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ 10 న జరిగిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు మానసిక ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో "విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలో నేహా పాల్గొని రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యా కమిషనర్ దేవసేన చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు 2000 రూపాయల నగదు బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేలకొండపల్లి డిగ్రీ కళాశాల నుండి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించడం చాలా అభినందనీయం అన్నారు. నేహా కళాశాలలో జరిగే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు తో పాటు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఆపదమిత్ర ప్రోగ్రాంలోనూ, గువ్వల గూడెం గ్రామంలో జరిగిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో ఎన్ఎస్ఎస్ కార్యకర్తగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నేహను ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జెడ్.మార్జియనా, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు నేహాను శాలువాతో సత్కరించి అభినందించారు

# పైచదువులకు లండన్ వెళ్లిన గిరిజన బిడ్డ



**గరిడేపల్లి ప్రజావాణి మే 17:** గరిడేపల్లి మండల పరిధిలో గల గారకుంట తండా గ్రామానికి చెందిన గిరిజన పేద విద్యార్థి గుగులోతు సుందర్ నాయక్ బారతి ల ఏకైక కుమారుడు నిరుపేద విద్యార్థి అయిన గుగులోతు రమేష్ నాయక్ పై చదువుల నిమిత్తం లండన్ వెళ్లారు గిరిజన కుటుంబంలో పుట్టిన పేద విద్యార్థి విదేశాలకు వెళ్లడంతో మండల టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు తెలియజేసిన వారిలో హుజూర్నగర్ నియోజకవర్గ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు నీలా హేమ్లా నాయక్ మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సందీప్ నాయక్ నరేందర్ నాయక్ భాష నాయక్ బాబులాల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి:

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 17:**మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు వారం రోజుల్లో సన్మానం ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, విజయరామణారావు జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ఉత్తమ ఫలితాలు ప్రతి ఒక్కరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సూచించారు.ఆదివారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. గత రెండేళ్లుగా జిల్లాలో విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు, అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు.ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని తెలిపారు.ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా అభివృద్ధి చేసి విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించామని చెప్పారు. దీంతో ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు .పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉండగా, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు ప్రతిభ కనబర్చారని తెలిపారు. వీరందరికీ రాబోయే వారం రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయుల కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించబడే విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఉత్తమ ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అధికారులకు సూచించిన ఆయన, ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ముఖ్యంగా ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.

గత ఏడాదితో పోలిస్తే ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు అక్కడితో ఆగిపోకుండా, ఇంటర్మీడియట్‌లో తమ ఆసక్తికి అనుగుణమైన కోర్సులను ఎంచుకుని మరింత ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

పెద్దపల్లి జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని కలెక్టర్ పేర్కొన్నారు.

అనంతరం ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలిసి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి, ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో అపరిచితుల కదలికలపై నిఘా అవసరం

- "పల్లె నిద్ర"తో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన
- కానిస్టేబుల్ శ్రీనివాస్




**బెజ్జంకి, మే 17 (ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ పోలీసు అధికారి కానిస్టేబుల్ శ్రీనివాస్ శనివారం గ్రామంలోని మహిళలు,రాత్రి వేళల్లో బయట నిద్రించే వారికి ప్రత్యేక సూచనలు చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాల ఘటనల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా బెజ్జంకి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామంలో వీధి వీధి తిరుగుతూ మహిళలకు భద్రతా సూచనలు తెలియజేయగా, స్థానిక యువత కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో చైతన్యం కల్పించారు.

# కౌన్సిలర్ ఒగ్గు రమేష్ ను పరామర్శించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

- జమ్మికుంటలో నిత్య జనగణమన రూపకర్త పింగిలి ప్రశాంత్ రెడ్డి



**జమ్మికుంట మే 17 (ప్రజావాణి):**జమ్మికుంట పట్టణంలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లి ఇటీవల మండలంలోని మడిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించారుఆదివారము మండలం కేంద్రం లోని ఒగ్గు రమేష్ ఇంట్లో కాజీపేట ఏసీపీ నిత్య జనగణమన రూపకర్త పింగిలి ప్రశాంత్ రెడ్డి కౌన్సిలర్ ను పరామర్శించారుమృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారుమృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారురమేష్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఏసిపి ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో రాజిరెడ్డి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థికి ఘన సన్మానం




**మంథని నియోజక వర్గం, మే 17, ప్రజావాణి:**ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ఈరోజు "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థిగా బెజ్జంకి దిగంబర్ ను కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా లెక్చరర్స్ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందిస్తూ, కృషి, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగాపురిలో సైడ్ డ్రైనేజీలు నిర్మించాలి



**మంథని నియోజక వర్గం, మే 17, ప్రజావాణి:** మంథని మునిసిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురి మంథని – ముత్తారం ప్రధాన రహదారిని ఆనుకుని ఇరువైపులా ఉన్నది. గ్రామం ఏర్పడి 70 సంవత్సరాలు దాటినా ప్రధాన రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలం వరదనీరు ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు

- డిఆర్డిఓ శ్రీరామ్
- జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ నమోదు చేసుకున్న వారికి అవకాశం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించే అవకాశం ఉన్నందున, జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ ప్రక్రియ నమోదు చేసుకున్న వారికి పనులు కల్పిస్తున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం 63 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని, మే 16న పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు 16.76 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉద్యానవన పంటల సాగు క్రింద మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, వెదురు, జీడిమామిడి, మునగ, కొబ్బరి, శీతాకాలం వంటి తోటల పెంపకానికి ప్రోత్సహించి రైతులకు శాశ్వత ఆదాయ వనరులను కల్పించడం జరుగుతుందని, 5 ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులనీ, జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మండల కార్యాలయంలోని ప్రోగ్రాం అధికారి, అదనపు ప్రోగ్రామ్ అధికారిని సంప్రదించాలని డిఆర్డిఓ కె శ్రీ రామ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

- గిరిజన సంక్షేమం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో 2 నుండి 4 నెలల పాటు వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు, ఇట్టి అవకాశాన్ని ఖమ్మం జిల్లా పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలనీ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, బ్యూటీ తెరపిస్ట్, సిఆర్ఎం డొమెస్టిక్ నాన్ వాయిస్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్ కోర్సులను భద్రాచలంలోనీ గిరిజన భవన్ ప్రక్కన ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ అందించనున్నట్లు, టైలరింగ్ కోర్సు కు 9వ తరగతి ఆపైన అర్హత, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కొరకు ఇంటర్మీడియట్, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.అలాగే గెస్ట్ సర్వీస్ అసోసియేట్, గోట్/షీప్ ఫార్మర్, వేర్హౌస్ అసోసియేట్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ కోర్సులను ఇల్లందు సుదిమల్ల యూత్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ అందించ నున్నట్లు, గోట్/షీప్ ఫార్మర్ కొరకు 8వ తరగతి ఆపైన అర్హత, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించబడు తుందని, అర్హత గల 18 నుండి 35 సంవత్సరాలు గల గిరిజన యువతీ, యువకులు ఆధార్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ కార్యాలయం (ఎస్ 30)లో మే 21 లోగా తమ దరఖాస్తును సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి ఆ ప్రకటనలో తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి51 జీవోను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

- ఆన్లైన్లో నమోదు లేని కార్మికుల పేర్లను నమోదు చేయాలి
- సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్
- గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జనరల్ బాడీ సమావేశం
- వేల్పుల రాములు





**జమ్మికుంట మే 17 (ప్రజావాణి)** అదివారం రోజున గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ జనరల్ బాడీ సమావేశం వేల్పుల రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగినదిఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల శంకర్.మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సదుపాయం అందించాలని, కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలం దాటిపోయినప్పటికీ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని, గ్రామస్థాయి నుండి ఐక్యం చేసి కార్మికులందరూ పోరాటానికి సన్నద్ధాం చేసే దానిలో భాగంగా ఈ యొక్క సమావేశాలు నిర్వహించడం జరుగుతుందనితెలిపారుప్రభుత్వం ఇప్పటికైనా పంచాయతీ కార్మికుల సమస్య పరిష్కారం చేయనట్లయితే కార్మికుల జీతాలు పెంచనట్లయితే పంచాయతీ కార్మికులు మరో సమ్మె పోరాటానికి సన్నద్ధమవుతారని తెలిపారుఈ యొక్క కార్యక్రమంలో యూనియన్ మండల కమిటీ సభ్యులుపోతుల రమేష్ రమేష్ మైలారపు రవి జిల్లెల్ల లక్ష్మి అందే లత దార వేణి రాజేశం నాయకులు పరశురాములు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి...

- అమ్మ ఆడుకొనియద్దు.. పెళ్ళాం పెట్టనీయద్దు...
- తెలంగాణ రాష్ట్రంలోని రైతుల దుస్థితి..
- కేంద్ర ప్రభుత్వం పరిపాలన.. రైతుల హారిగోసా...



**హైదరాబాద్/మన ప్రజావాణి (మే17):** అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అని పాత కాలం సామెత. ప్రస్తుతం తెలంగాణలో రైతుల పరిస్థితి అలానే ఉంది. వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు గానీ, ఎరువులు గానీ, కొందామంటే దొరకని పరిస్థితి. ఒకవేళ విత్తనాలు దొరికినా, సరైనవైతే ఫరవాలేదు. నాణ్యతలేని విత్తనాలైతే, మొత్తం పెట్టుబడి పెట్టి, కాలం చివరికొచ్చాక దిక్కుతోచని పరిస్థితి. పంట పండదు. విత్తన కంపెనీలపైన చర్యలుండవు. నష్టపోయిన రైతులకు పరిహారం ఉండదు. ఒకే ప్రాంతం వారై ఉండి, అదీ పెద్ద సంఖ్యలో ఉండి, గట్టిగా పోరాడితే, అరకొరగా పరిహారం లభిస్తే లభించవచ్చు. లేకపోతే లేదు. ఎరువుల విషయమైతే మరింత దారుణం. ప్రభుత్వం ధరలను నియంత్రించే యురియా, డిఎపిలు దొరకటం గగనతలం అవుతున్నది. ఒక్కో బస్తా కొనుగోలుకు రోజుల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కొత్త పద్ధతి యాప్లో నమోదు చేసుకోవాలని పెట్టారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు, సెల్ ఆపరేట్ చేయటం రాని రైతుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. ఇక మిగిలిన ఎరువులైన అమోనియా, పొటాషియం, 28-28-0 మొ.గు వాటి ధరలు, రూ.వందల్లో నుండి వేలల్లోకి చేరుకొన్నాయి. న్యూట్రియన్స్ బేస్డ్ సబ్సిడీ స్కీంలో, కంపెనీలకు సబ్సిడీ ఇచ్చి, ధరలు మీ ఇష్టం అని వదిలివేసిన ఫలితం ఇది. ఈ పై వ్యవహారమంతా కేంద్ర ప్రభుత్వం నిర్వాకం వల్ల తలెత్తిన ఇబ్బంది. ఇది కాక ప్రకృతిపరమైన ఇబ్బందులు. అతివృష్టి, అనావృష్టి. నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిణామాలు కొన్ని జిల్లాల్లో జరుగుతున్నాయి. అలా ఎండిపోయిన పంటలను, రైతు తనచేత్తో తానే తగులబెట్టుకొనే విషమ పరిస్థితి కూడా ఏర్పడుతున్నది. గత ఖరీఫ్ సీజన్లో అనేక జిల్లాల్లో అధిక వర్షాల సమస్య వెంటాడింది. ఒకేసారి కుండపోతలాగా వచ్చాయి. దీనివల్ల వచ్చే వరదలతో చేతికొచ్చిన పంటలు చేలోనే పడిపోవటం, నీళ్లల్లో నాని మొక్క మొలవటం, పంట కుళ్లటం, వెరసి పంట పూర్తిగా దెబ్బతింది. ఈ పరిస్థితి తీవ్రమైనప్పుడు కేంద్రబృందాలు వచ్చాయి. రాష్ట్ర అధికార యంత్రాంగం జరిగిన నష్టాన్ని వివరించింది. ఇదంతా మీడియాలో ప్రముఖంగా వచ్చింది. ఆ బృందాలు పంట దెబ్బతిన్న రైతులకు సానుభూతి ప్రకటించాయి. జరిగిన నష్టం పట్ల విచారం వ్యక్తం చేశాయి. పూర్తి నష్టాన్ని గురించి కేంద్రానికి నివేదిస్తామని చెప్పి వెళ్లిపోయాయి.

రాష్ట్ర ప్రభుత్వం వైపునుండి మంత్రుల పర్యటనలు జరిగాయి. పంట నష్టాలను పరిశీలించారు. అంతో ఇంతో పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఇదీ జరిగిన తంతు. ఆ తరువాత పరిహారం కోసం, కేంద్రమూ నిధులేమీ ఇవ్వలేదు. రాష్ట్రమూ ఇవ్వలేదు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోనూ, శాసన సభ మొదటి సమావేశాల్లోనూ, పంటల బీమా అమలు చేస్తామన్నారు. తరువాత దాని గురించి పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా యోజన ప్రయివేటు ఇన్సూరెన్సు కంపెనీలు వేలకోట్ల రూపాయలు పోగుచేసుకోవటానికి తప్ప, రైతులు పంట నష్టపోతే ఏ రాష్ట్రంలోని రైతులకూ ఉపయోగపడ్డ దాఖలాలు లేవు. తెలంగాణా పంటపై మరొక దాడి కోతులది. ఇది దాదాపు అన్ని జిల్లాల్లో ఉంది. అనేక గ్రామాలలో రైతులు, కోతుల బారినుండి పంటలను కాపాడుకోవటానికి,కుక్కలను–కొండముచ్చులను పెంచుకొంటున్నారు. ఉదయం 5గం.ల నుండి, సాయంత్రం 7గం.ల వరకు ఒక్క గంట కూడా విడువకుండా పొలంలోనే ఉండాల్సిన పరిస్థితి. ఏ కాస్త సమయం చిక్కినా పంట నాశనం చేస్తున్నాయి. ప్రభుత్వం ద్వారా ప్రతి జిల్లాలో స్టెరిలైజ్ (సంతాన నిరోధక) కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసింది. ఆచరణలో అమలు శూన్యం. ఇంకా కొన్ని చోట్ల అడవి పందులు, నెమళ్లు, నక్కలు కూడా పంటలను పాడు చేస్తున్నాయి. ఇన్ని కష్టాలను దాటుకొని పంటలు పండిస్తే, ఆ పంటను అమ్ముకోవటం రైతుకు అతిపెద్ద భారమవు తున్నది. కనీస మద్దతు ధరలు ప్రకటించటం కాదు. దానికి చట్ట బద్దత కల్పించాలని 434 రైతు సంఘాలు కల్సి ఏర్పాటు చేసుకొన్న ఎస్కెఎం ఢిల్లీలో ఆందోళన చేస్తే, కల్పిస్తామని రాత పూర్వక హామీ ఇచ్చింది మోడీ బీజేపీ ప్రభుత్వం. ఇప్పుడు దాని ఊసెత్తటం లేదు. దీనివల్ల పండిన పంట ఎంతకమ్ము కోవాలో, ఎక్కడమ్ముకోవాలో, ఎప్పుడమ్ము కోవాలో, అమ్మకపోతే పంటను ఎక్క దుంచుకోవాలో తెలియక రైతు అల్లడితల్లడవుతున్నాడు. ఉదాహరణకు ప్రస్తుత పరిస్థితే చూస్తే, ఇప్పుడు తెలంగాణాలో రెండు రకాల పంటలు పండించిన రైతులు తీవ్రమయిన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఆ రెండు పంటలు ఒకటి ధాన్యం, రెండు మొక్కజొన్న. ఎకరానికి సరాసరి 40 బస్తాలు ధాన్యం, 40 క్వింటాళ్లు మొక్కజొన్న రాష్ట్రంలో పండింది. ధాన్యం ఎ గ్రేడ్ రకానికి క్వింటాల్ రూ.2,389, సాధారణ వడ్లకు రూ.2,369, మొక్కజొన్న క్వింటాళ్లకు లు2,400 మద్దతు ధరగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కానీ దానికి చట్టబద్దత లేదు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో మొక్కజొన్న పంటకు పూర్వ వైభవం కల్పిస్తామని ఘనంగా ప్రకటించింది. వడ్లకు క్వింటాల్కు రూ.500, (ఆరు గ్యారంటీల్లో ఒకటిగా) మొక్కజొన్నకు రూ.330 అదనంగా బోనస్ ఇస్తామని ప్రకటించింది. అంటే వడ్లకు రూ.2,869, (మొత్తం సాధారణ రకమే అనుకొన్నా) మొక్కజొన్నకు రూ.2,770 రావాలి. కానీ బయట వ్యాపారులు ఈ రెండు పంటలు క్వింటాల్ రూ.1700 నుండి 1900వరకు మాత్రమే కొంటున్నారు. అంటే ప్రతి క్వింటాకు రూ.వెయ్యి రైతు నష్టపోతున్నాడు. రైతు సంఘాలు, రైతులు ఆందోళనలు చేస్తే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొందరు మంత్రులయితే ప్రతి గింజా కొంటామని డాబుగా ప్రకటించారు కొనుగోలు కేంద్రాలు తెరిచారు. కానీ కొనుగోళ్లు జరగటం లేదు. కొనుగోలు కేంద్రాలు తెరిచిన నెల తరువాత నిన్న (12 మే 2026) ముఖ్య మంత్రి ఒక సమీక్షా సమావేశం పెట్టి ప్రకటన చేశారు. అందులో ఆయన ప్రతి ఒక్క అధికారీ జవాబుదారీ తనంతో పనిచేయాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్లనూ వదిలేది లేదన్నారు. లారీలు సమకూర్చని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొంటామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుకు ఎలాంటి ఇబ్బందీ రావద్దన్నారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు పొందుతున్నదే ఇబ్బందులు, సమస్యలు తప్ప మరొకటి కాదు. ప్రభుత్వ సమీక్షలో వచ్చిందో రాలేదో తెలియదు కానీ, కొనుగోలు కేంద్రాలలో కొనటానికి పదవ తరగతి విద్యార్థికి పరీక్షలు ఆరు సబ్జెక్టుల్లో పెట్టినట్లు, ధాన్యానికీ ఆరు రకాల పరీక్షలు పెడుతున్నారు. 1) తేమ 17శాతం. 2) మట్టి పెళ్లలు రాళ్లు 1శాతం. 3) చెత్త ఒక శాతం. 4) చెడి పోయినవి-రంగుమారినవి ఐదు శాతం. 5) పూర్తిగా తయారు కానివి మూడు శాతం. 6)తక్కువ రకాలు ఆరు శాతం. ఈ ఆరు పరీక్షలలో ధాన్యం పాస్ అయితేనే కాంటాకు అర్హత పొందుతుంది. ఏ ఒక్క పరీక్షలో ఏ ఒక్క శాతం పెరిగినా ఫెయిల్ అయినట్లే. విద్యార్థులకు తగ్గితే ఫెయిల్, ధాన్యానికి పెరిగితే ఫెయిల్. ఈ పరీక్షకోసం మొత్తం ధాన్యం రాశి నుండి ఇరవై గ్రాముల ధాన్యాన్ని ప్రామాణికంగా తీసుకొని ఈ కొలతలు తీస్తున్నారు. బంగారం తూకం వేసే కాటాతో ధాన్యాన్ని కొలుస్తున్నారు. నాలుగింట మూడొంతుల రైతుల ధాన్యం ఏదో ఒక అంశంలో ఫెయిలై అనర్హత పొందుతున్నది. ఇన్ని పరీక్షలు పాసై పంపే ధాన్యంను కూడా దిగుమతి చేసుకోవటానికి మిల్లర్లు తరుగు పేరుతే ఐదు నుండి ఎనిమిది కేజీల వరకు కోత పెడుతున్నారు. ధాన్యం దిగుబడిలో రాష్ట్రం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందున్నది. ఈ ఘనత మాదంటే మాదని బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడి ప్రచారం చేసుకొంటున్నాయి. కానీ రైతు అమ్ము కోవటానికి పడుతున్న కష్టానికి భాద్యత మాత్రం తీసుకోవటం లేదు.

ఇక మొక్కజొన్న రైతు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఉదాహరణకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజక వర్గాన్ని తీసుకొంటే అక్కడ బోనకల్ మండలం, గోవిందాపురం అనే గ్రామంలో ఏప్రిల్ 14న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి గింజా కొంటామని ప్రకటించారు. కానీ రాష్ట్రమంతా ఆశ్చర్యకరమైన నిబంధన పెట్టారు. ఎకరానికి 26 క్వింటాళ్ల 30 కేజీలు మాత్రమే కొంటారట. సగటు దిగుబడి 40 క్వింటాళ్లు ఉంది. మిగిలిన మొక్కజొన్నలు ఎక్కడమ్ముకోవాలి. ఆ గ్రామంలో ఒక లక్షా ఇరవైవేల బస్తాలు కాటా వేశారు. అందులో 39,680 బస్తాలు 60 లారీల ద్వారా మార్క్ఫెడ్కు పంపారు. 12 లారీలలోని బస్తాలు మాత్రమే దిగుమతి అయ్యాయి. మిగిలిన లారీలన్నీ 15 రోజుల నుండి అన్లోడ్ కాకుండా అలానే ఉన్నాయి. కాటావేసిన మిగిలిన 80,320 బస్తాలు పొలాల్లో ఉన్నాయి. వాటిని తీసుకుపోవటానికి మార్క్ఫెడ్ లారీలు పంపటం లేదు. లారీలు రావాలంటే రైతులే ప్రతి బస్తాకు 40 నుండి రూ.50 ఇస్తున్నారు. అంటే క్వింటాకు రూ.100 అవుతున్నది. ఒక్కో లారీకి కిరాయి సుమారు రూ.30వేలు రైతులు భరించాల్సి వస్తున్నది. ఇంత చేసి లారీ మాట్లాడుకోని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే అధికారులు ట్రక్ షీట్ ఇవ్వటం లేదు. రోజుకు ఒక్కో కొనుగోలు కేంద్రంలో 200 టన్నులు మాత్రమే కొనుగోలు చేయమన్నారు. అంతకంటే ఎక్కువకు ట్రకోట్లు ఇవ్వలేము, కాబట్టి మీరు లారీలు మాట్లాడుకోని వచ్చినా అవి ఇక్కడ ఖాళీగా పెట్టడమే తప్ప మేమేమీ చేయలేమంటున్నారు. ఈ గ్రామంలో ఇంకా కాంటా వేయాల్సినవి 1,20,000 బస్తాలున్నాయి. ఆ కాంటా కోసం కనీసం బస్తాలు కూడా పంపటం లేదు. అవీ పొలాల్లోనే ఉన్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు వేసవి వేడి తీవ్రంగా ఉండటం వల్ల రెడోజోన్గా ప్రకటించారు. ఇప్పటికే ఆ గ్రామంలో నాలుగెకరాల్లో పంట కాలిపోయింది. పక్కనే ఉన్న చింతకాని మండలంలో (మధిర నియోజకవర్గమే) అగ్ని ప్రమాదానికి 15 ఎకరాల్లో పంట దగ్ధం అయింది. ఒక ట్రాక్టర్ కాలి పోయింది. 30 గొర్రెలు కాలిపోయ్యాయి. 50 గొర్రెలు చావుబతుకుల మధ్య ఉన్నాయి. ఇవన్నీ పొలాల్లో జరిగినవే. పంట కాలిపోయిన పొలాల్లోని వ్యవసాయ బోరుబావిల్లోని, పైపులు మోటార్లు కూడా పూర్తిగా తగులబడి పొయ్యాయి. దీనికి తోడు ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు రైతులు ఏమి చెయ్యాలో దిక్కుతోచని పరిస్థితిలో బిక్కు బిక్కుమంటూ పొలాల్లో ఉంటున్నారు. గన్నీ సంచులు ఇవ్వరు. కాంటాలు వెయ్యరు. లారీలు పంపరు. వచ్చిన లారీల్లో పంపిన బస్తాలు దిగుమతి చెయ్యరు. దిగుమతి చేసినా బిల్లులు రావు. ఇది ఒక్క గ్రామం లోని పరిస్థితే కాదు. మొత్తం రాష్ట్రం పరిస్థితే ఇలా ఉంది. మంత్రులు గానీ అధికారులు గానీ పట్టించుకోవట్లేదు.ఇందులో కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఒక్కో ఎకరానికి పెట్టుబడి రూ.40 వేలు. కౌలు 20వేలు అవుతున్నది. వాళ్ల పొలాలు పంటలు రికార్డులలో నమోదు కావట్లేదు. భూ యజమానులు వచ్చి థంబ్ వేయాలంటున్నారు. అమెరికాలోనో, హైదరాబాద్లనే ఉండే వారు దీనికోసం రారు. ఆ పేరుతో కౌలు రైతుల పంట అసలు లెక్కలోకే తీసుకోవటం లేదు. రాష్ట్రంలో కౌలు రైతులు 26శాతం మంది ఉన్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తే రైతుకు కాస్తయినా ఉపశమనం లభిస్తుంది. ఫ్యూచర్ సిటీలే కాదు, వ్యవసాయానికి భద్రత లేని, రైతుకు రక్షణ లేని తెలంగాణకు ఫ్యూచర్ ఉండదని గమనించాలి. తగిన చర్యలు చేపట్టాలి.

# నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- చేనేత సంఘాల రుణమాఫీకి కృషి చేస్తాం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంటద విజయ రమణారావు
- ఘనంగా పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, మే--17:** పూర్వం గ్రామాల్లో తెల్లవారుజామునే లేచి మగ్గాలు నేస్తూ సమాజానికి వస్త్రాలు అందించిన ఘన చరిత్ర పద్మశాలీలదని, కులవృత్తిని నమ్ముకున్న ఏ కుటుంబం కూడా ఎన్నడూ దివాలా తీయలేదని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్లో జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమానంగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పద్మశాలీల కులవృత్తిని పరిరక్షించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ.30 కోట్ల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి వందశాతం న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే సుల్తానాబాద్తో పాటు పలు ప్రాంతాల్లో పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నిర్మించామని గుర్తుచేశారు. స్థానిక సంఘం నాయకులు కోరిన మేరకు రాబోయే రెండున్నర సంవత్సరాల్లో ప్రతి ఏడాది రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు నిధులు కేటాయించి, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణాలను పూర్తి చేస్తామని ప్రకటించారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూముల కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో స్థలాలు అందుబాటులో లేకపోవడంతో కోర్టు భవనం, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, రూ.5 కోట్ల మహిళా సమాఖ్య భవనాలను రాఘవాపూర్, పెద్దాపూర్ వంటి శివారు ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందన్నారు.పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించే అంశంపై సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వేముల రామమూర్తితో కలిసి సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న ప్రదేశాలను పరిశీలించి స్థలం కేటాయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజ్కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల రామమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, జూలపల్లి మాజీ జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా యువజన అధ్యక్షుడు మెరుగు యాదగిరి, నాయకులు కొలిపాక సత్తయ్య, స్వతంత్ర కుమార్, పలు మండలాల అధ్యక్షులు, మహిళలు, పద్మశాలి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు

- రాఘవాపూర్ సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్



**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , మే--17:** రాఘవాపూర్ గ్రామంలో 2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనుకుల మొండయ్య విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తాడిచెట్టి చామంతి శ్రీకాంత్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచ్గా పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలైనా అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.అనంతరం కనుకుల మొండయ్య మాట్లాడుతూ, గ్రామంలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు పొందేందుకు ఉపాధ్యాయులు ఎంతో శ్రమించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోట శ్రీనివాస్, రాఘవాపూర్ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ వాణి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు బలమైన పునాది విద్య జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) మే 17** నల్లగొండ కలెక్టరేట్ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నల్గొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా విజయోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు మొదటి స్థానంలో నిలిచిన 13 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు కేజీబి వి మరియు మోడల్ స్కూల్లకు చెందిన ఐదుగురు విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులు జూనియర్ కళాశాలల నుంచి ముగ్గురు విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇష్టంతో కష్టపడి చదవాలని చెప్పారు పదవ తరగతితో చదువును ఆపకుండా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించాలని పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదివితేనే నేటి పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు గ్రాడ్యుయేషన్ విద్యతో జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని తెలిపారు పై చదువులకు వెళ్లే విద్యార్థులకు సరైన దిశానిర్దేశం అవసరమని ఉపాధ్యాయులు ఎంఈఓలు విద్యార్థులను ప్రోత్సహించే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లేదా పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు

అనంతరం మానసిక దివ్యాంగులకు అవసరమైన కిట్‌లను జిల్లా కలెక్టర్ అందజేసి వారి పట్ల సామాజిక బాధ్యతను తెలియజేశారు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి దస్రునాయక్ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఎంఈఓ లు ఉపాధ్యాయులు విద్యార్థులతల్లిదండ్రులు హాజరయ్యారు

# దృశ్య కావ్య ము కవితల పోటీల్లో ఉత్తమ విజేత నాగేశ్వర రావు..




**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజక వర్గంలో నీ వజ్ర పుకొత్తూరు మండలం బైపల్లి గ్రామస్తుడు కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు మద్దు నాగేశ్వరరావు ను ఉత్తమ విజేతగా ఎంపికయ్యారు. విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యం లో నిర్వహించిన దృశ్య కావ్యం కవితల పోటో లో నాగేశ్వరరావు రాసిన "ఎవరిదీ పా పం " శీర్షికలో రాశారు. ఇటీవల నిర్వహించిన వినూత్న కార్యక్రమం లో దృశ్యం మాది – కవిత్వం మీది కవితా పోటీ విశేష స్పందన తో సుమారు 280 మంది కవులు, కవి యిత్రులు పాల్గొన్నారని కళా వేదిక నిర్వాహకులు తెలియజేశారు. ఛైర్మ పర్సన్ కొల్లి రమావతి, మహిళా అధ్యక్షురాలు జి. భవానీ, కన్వీనర్ మహమ్మద్ రఫీ, యువజన అధ్యక్షులు పెద్దింటి ముకుందరావు ఆధ్వర్యంలో శనివారం జరిగినట్లు తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం అంద జేస్తామన్నారు. నాగేశ్వర రావుకు ఉత్తమ విజేతగా ఎంపిక పట్ల అభ్యుదయ ఆంధ్ర హైస్కూల్ ప్రిన్సిపల్ మొరిపల్లి బాబూరావు, ఛత్తీస్గఢ్ తెలుగు మహా సంఘం కన్వీనర్ లండ రుద్రమూర్తి, కవి, రచయిత చొక్కర తాతారావు, బైపల్లి యువజన సేవా సంఘం అధ్యక్షులు పరుసుపల్లి వెంకట రావు తదితరులు అభినందించారు.

# దిగ్విజయంగా విద్యా వారోత్సవాల ముగింపు వేడుకలు



**మంథని నియోజక వర్గం, మే 17, ప్రజావాణి:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్లేపల్లి మంథనిలో ఆదివారం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల ఏడవ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఇన్స్టిట్యూషనల్ అకాడమిక్ ఎక్సలెన్స్ మరియు వ్యాలిడిక్టరీని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జై కిషన్ ఓజ మాట్లాడుతూ విద్యా వారోత్సవాలు నిర్వహించడం ద్వారా కళాశాల నిర్వహణలో పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను పాలుపంచుకునేలా చేయడం ద్వారా కళాశాల గుర్తింపును సమాజంలోకి సమర్ధవంతంగా తీసుకుపోయే అవకాశం ఉందని, ఈ కళాశాల మెరిట్ విద్యార్థుల వివరాలను తెలియజేయడం ద్వారా కళాశాల పట్ల గొప్ప గౌరవం పెంపొందే అవకాశం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాదాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు జరిగిన కృషిని గురించి వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులు చదువులో రాణించి కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల నుండి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎన్నికైన విద్యార్థులను, పీజీ, బీఈడీ, ఉన్నత విద్యాభ్యాసానికై వివిధ యూనివర్సిటీలలో సీటు పొందిన విద్యార్థులను, గత సంవత్సర కళాశాల టాపర్లను శాలువాలతో సత్కరించి మెమెంటోలను ప్రధానం చేయడం జరిగింది. తదనంతరం పూర్వ విద్యార్థుల మండలి తరపున కళాశాల ప్రిన్సిపల్ ను, సిబ్బందిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షులు కొండెల మారుతి, మల్లెపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు ఉమాదేవి, పద్మజ, రమాదేవి, కిషన్ రావు, రవీందర్ రెడ్డి, రవి, డిగంబర్ , వైస్ ప్రిన్సిపల్ పరిషయ్య, కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, బోధనేతర సిబ్బంది రాజు, సురేష్, దుర్గరాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సలీం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ మా కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక నమస్కారాలు



**జమ్మికుంట మే 17 (ప్రజావాణి):**మన హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన అంకితభావం కలిగిన కాంగ్రెస్ కార్యకర్త సలీంఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించడం మనందరికీ తీవ్ర విషాదాన్ని కలిగించింది. ప్రతి కార్యక్రమంలో పార్టీ కోసం ముందుండి పనిచేసిన ఒక మంచి మనిషిని కోల్పోవడం నిజంగా బాధాకరంసలీం కేవలం ఒక కార్యకర్త మాత్రమే కాదుకష్టకాలంలో కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నిజమైన కాంగ్రెస్ సైనికుడు. ఈరోజు ఆయన లేని లోటు పార్టీకి స్నేహితులకు ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులకు ఎన్నటికీ తీరని నష్టం కుటుంబ పెద్దను కోల్పోయిన వారి ఇంటి పరిస్థితి మన హృదయాలను కలచివేస్తోందిఈ కష్ట సమయంలో మనం అందరం కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపైఉందిఅందుకే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందినకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి గ్రామానికి చెందిన మన కుటుంబ సభ్యులందరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాము ఎవరికి ఎంత సాధ్యమైతే అంత సహాయం చేయండి ఆ సహాయం వారి పిల్లల చదువులకు ఇంటి అవసరాలకు కుటుంబ భరోసాకు ఉపయోగపడుతుంది మనం ఇచ్చే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ధైర్యంగా నిలుస్తుందిఇది రాజకీయాల కోసం కాదుఇది ఒక మనిషి కోసం పార్టీ కోసం చివరి వరకు నిలబడిన ఒక కార్యకర్త కుటుంబాన్ని ఆదుకునేందుకు చేస్తున్న మానవతా ప్రయత్నం మనందరం కలిసి మనం ఉన్నాం అనే నమ్మకాన్ని ఆ కుటుంబానికి ఇవ్వాలిసలీం ఆత్మకు శాంతి చేకూరాలంటే ఆయన కుటుంబం ఒంటరిగా లేదని మన చేతలతో నిరూపించాలికాంగ్రెస్ పార్టీ అంటే కేవలం రాజకీయ పార్టీ కాదు కష్టసుఖాల్లో ఒకరికొకరం అండగా నిలిచే పెద్ద కుటుంబం అని మరోసారి చూపిద్దాంసలీం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాము.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గం అధ్యక్షుడు జెకె తండ్రి జవ్వాజి మల్లయ్య పెద్దకర్మలో పాల్గొన్న

- పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు
- జవ్వాజి మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బి ఆర్ ఎస్ నాయకులు



**జమ్మికుంట మే 17 (ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గం కన్వీనర్ బిఆర్ఎస్ పార్టీ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ జెకె తండ్రి జవ్వాజి మల్లయ్య పెద్దకర్మ ఆదివారం రోజున సిరిసేడు గ్రామం లో ఘనంగా నిర్వహించారుపలువురు పలువురు ప్రముఖులు హాజరై జవ్వాజి మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొని ముదిరాజ్ కుల హక్కులకై ఎంతగానో కృషి చేసిన వ్యక్తి జవ్వాజి మల్లయ్య మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు మల్లయ్య ముదిరాజ్లకు అనేక సేవలు అందించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారుఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఇల్లంతకుంట పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఉమ్మడి జమ్మికుంట మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్ ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ మల్లిక్ ఎం వి కె కన్నూరి సత్యనారాయణ కోడం రాజు పుట్టరాజు శీలం రాజు ప్రియాంక స్వాతి రెడ్డి దబ్బెట రాజు జానీ హై కోర్ట్ అడ్వకేట్ రాహుల్ విక్రమ్ రాకేష్, అఖిల్, తోపాటు తరులు పాల్గొన్నారు

# బోయకొండపై పోటెత్తిన భక్తజనం

- వేసవి సెలవులతో శక్తి క్షేత్రంలో కిటకిటలాడిన యాత్రికులు





**మన ప్రజావాణి చౌడేపల్లి, మే 17:**అన్నమయ్య జిల్లా ప్రసిద్ధ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. వేసవి సెలవులు కొనసాగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు బోయకొండకు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, అమ్మవారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు సాయంత్రం వరకు కిక్కిరిసిపోయాయి. భక్తులు కుటుంబ సమేతంగా కొండపైకి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ ప్రత్యేక హారతులు సమర్పించగా, మరికొందరు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో వాహన రాకపోకలు కొంతసేపు ఇబ్బందికరంగా మారాయి. ముఖ్యంగా ఘాట్ రోడ్డులో భారీ వాహనాల రాకతో ట్రాఫిక్ నెమ్మదిగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకరణలో అమ్మవారి దివ్య రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాదాలు, విశ్రాంతి సదుపాయాలు, క్యూ లైన్ నిర్వహణ వంటి ఏర్పాట్లు చేశారు. యాత్రికుల వసతుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి సేవలు అందించారు. భక్తుల రద్దీ దృష్ట్యా చౌడేపల్లి ఎస్ఐ చిన్నరెడ్డప్ప ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాలను క్రమబద్ధీకరిస్తూ భక్తులకు సూచనలు అందించారు. భక్తుల రద్దీ కారణంగా బోయకొండ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చినప్పటికీ భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు



**చిలుకూరు మే17:( ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ మెగా బ్లడ్ డొనేషన్ సంస్థల వ్యవస్థాపకుడు కస్తూరి సురేష్ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు, ఇప్పటివరకు తాను ఎబి ప్లస్ బ్లడ్ ని 24 సార్లు డొనేట్ చేసి ఇంకా ఎవరైనా బ్లడ్ కావాలి అన్న కానీ డొనేట్ చేపిస్తున్నారు ,ఇంకా పేద కుటుంబం వారు హాస్పటల్లో డబ్బులకి ఇబ్బంది పడే వారికి మెగా బ్లడ్ డొనేషన్ ట్రస్టు ,హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు అని రెండు వాట్సాప్ గ్రూపులను స్థాపించి గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తూ ఎంతో కొంత సహాయం అందించారు, సురేష్ కి పెద్ద ఆపద వచ్చింది ప్రస్తుతం హైదరాబాదులో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు, అతని గుండెనుండి తన ఎడమ కాలు వరకు బ్లడ్ సర్కులేట్ కాకపోవడంతో లేదు చికిత్స జరుగుతుంది ఇప్పటివరకు 170000 ఖర్చు పైగా అయ్యింది ఇంకా లక్షల్లో వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంది, చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో కస్తూరి సురేష్ సరిత తమను ఆదుకోవాలని కోరారు,సహాయం చేసిన చేతులే ఇప్పుడు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు, వైద్యం కోసం దాతలు ముందుకొచ్చి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు సాయం చేయదలచిన వారు 9705715332 నెంబర్కు ఫోన్ పే చేయాలని కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- పూర్వ విద్యార్థి,యువ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డికి ఘన సన్మానం.










**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి మే 17:**రామగిరి మండలంలోని సుందిల్ల గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాలతో సెలబ్రెటీ బ్యాంకెట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత 2000, 2001బ్యాచ్ కి చెంది విద్యార్థులు ఒకే వేదికపై పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాలను పునరుద్ధరించు కున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులను పుష్పగుచ్చలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగి అందరినీ అలరించింది. ఈ సందర్భంగా వివేక వర్ధిని హైస్కూల్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి,ప్రస్తుతం గ్రామ యువ సర్పంచ్‌గా సేవలందిస్తున్న ముస్కుల నరేందర్ రెడ్డిని పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి,ప్రజల సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవను కొనియాడుతూ శాలువా,పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. సన్మానానికి స్పందించిన సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... తాను చదువుకున్న పాఠశాల పూర్వ విద్యార్థుల నుంచి ఈ గౌరవం అందుకోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమని, పూర్వ విద్యార్థుల మద్దతుతో మరింత సేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ ఆత్మీయ కలయిక అందరికీ మధుర జ్ఞాపకాలను మిగిల్చింది.

# నేరేడుచర్లలో సిమెంట్ బల్లాల ఏర్పాటు



**నేరేడుచర్ల(ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు రామాపురంలో ప్రధాన కూడలి వద్ద ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం 7వ వార్డు కౌన్సిలర్ వాస జ్యోతి శేఖర్ గారి సహకారంతో నిర్వహించబడింది. అలాగే మలిగిరెడ్డి సైదిరెడ్డి -- ఝాన్సీ దంపతులు మరియు జంగిలి ఝాన్సీ -- వీరయ్య కుటుంబ సభ్యులు తమ కుటుంబంలో మరణించిన వారి స్మారకార్థంగా రామాలయం, బస్తీ దవాఖాన మరియు ప్రధాన కూడలి ప్రాంతాల్లో ఈ సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంలో స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రయాణికులు, వృద్ధులు మరియు స్థానికులకు ఈ బల్లాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామాభివృద్ధి మరియు ప్రజా సౌకర్యాల కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత జరగాలని కోరుకున్నారు.

# పాతగూడూరు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి మే 17(ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అలనాడు 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం రోజున సంవిద బ్లాంకెట్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. “స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం...” అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు పాఠశాల పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న మిత్రులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. బాల్య నాటి ముచ్చట్లు, చదువుకున్న రోజుల్లో జరిగిన విశేషాలను పంచుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు.ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన పూర్వ విద్యార్థులందరికీ నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం, సుస్వాగతం పలుకుతూ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నాటి మిత్రుల కలయికతో ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ం

# పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ కాశీబుగ్గ లో నేడు నిరసన కార్యక్రమము ..

- పాల్గొననున్న మాజీ మంత్రి డాక్టర్ ఎస్ .అప్పలరాజు..




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**కూటమి సర్కారు అధికారము లోకి వచ్చాక ధరలు పెంచేసి వంటఇంట్లో అర్ధిక మంటలు రేపారు అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేసి బడుగు బలహీన వర్గాల పై అధిక ఆర్ధిక భారము మోయలేనివిదంగా ఉందని పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు.ఈ మేరకు ఈ నెల 18 తేదీన కాశీబుగ్గ లోని అంబేద్కర్ విగ్రహము వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ ఎస్.అప్పలరాజు పాల్గొంటూన్నట్లు తెలిపారు. ప్రజాపక్షాన పోరాటని అందరం కదలి రావాలనీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని నిరసిస్తూ, ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు నాయకత్వంలో పలాసలో నిరసన కార్యక్రమం నిర్వహించబడుతోంది.డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద, కాశీబుగ్గ జరుగుతుం దని పేర్కొన్నారు అందరికీ పిలుపు: ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలు, వాహనదారులు, కార్మికులు మరియు మధ్యతరగతి కుటుంబాల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాపక్షాన పోరాడుతోంది.ఈ ప్రజా నిరసన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామనీ తెలిపారు..

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన హాసినికి కలెక్టర్ సన్మానం





**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా అమీనాబాద్ మోడల్ కాలేజీ విద్యార్థిని గంధం హాసినిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జల్లి గ్రామానికి చెందిన హాసిని 971 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ప్రభుత్వ కాలేజీలో చదివి సాధించిన ఈ విజయానికి గుర్తుగా ఆమెకు ప్రశంసా పత్రంతో పాటు రూ. 10,000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, డీఐఈఓ శ్రీధర్ సుమన్, డీఈఓ రంగయ్య నాయుడులు హాసినిని, ఆమె తల్లి రాధికను శాలువాతో సత్కరించి అభినందించారు. విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ చిట్ల జ్యోతి, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెపా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా నెహాంత్ కుమార్



**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మెపా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా పాపయ్యపేట గ్రామానికి చెందిన ఉప్పరి నెహాంత్ కుమార్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ కాగ్నిజెంట్‌లో ఉద్యోగం చేస్తున్న నెహాంత్ కుమార్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ, విద్యావంతులు, యువత సమాజ సేవకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నెహాంత్ కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ముదిరాజ్ సమాజ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో కీలక మలుపులెన్నో...!

- మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్య ంలో జనరల్ బాడీ సమావేశం...?
- పెద్ద చెరువు”సర్వే చేసి ”ఆక్రమణలు తొలగించి..
- నూతన సభ్యత్వాలు కల్పించాలని అంటున్న పందిళ్ళపల్లి ముదిరాజులు
- వారసత్వాలలో కొందరికే అవకాశం దక్కిందా..?
- ఎన్నో ఏళ్ల కల సహకారం దిశగా అడుగులు వేస్తున్న ముదిరాజ్ యువత
- సుదీర్ఘ పోరాటం తర్వాత 50 మందికి సభ్యత్వాలు..మళ్లీ ఊపందుకున్న సభ్యత్వాల పోరు
- మన ప్రజావాణి సమగ్ర కథనం.... 7




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో కీలక పరిణామాలు మలుపులు అత్యంత ఆసక్తికరంగా మారుతున్నాయి. పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రికార్డులలో నమోదు అయ్యి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత పెద్ద చెరువు అనుబంధంగా ఉన్న కుంటలు మత్స్యశాఖ రికార్డులలో నమోదు కాబడి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ రికార్డు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల నుండి కలగా మారిన కల నెరవేర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన జీవోల ప్రకారం హక్కులు పొందేందుకు పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర కథనాలకు స్పందనగా జిల్లా రాష్ట్రస్థాయిలో సభ్యత్వాల కోసం దరఖాస్తులు వినతి పత్రాలు అందించేందుకు రంగం సిద్ధం చేసినట్లు పందిళ్ళపల్లి ముదిరాజ్ కుటుంబాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో పందిళ్ళపల్లి బొప్పారం గాంధీనగర్ కాలనీ అనంతసాగర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు సభ్యత్వాలు పొంది 123 మందితో ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. మత్స్య సొసైటీ ఏర్పాటు అయిన తొలినాళ్లలో 75 మందితో ఉన్నట్లు సీనియర్ మత్స్యకారులు గుర్తు చేస్తున్నారు. ఆ తరువాత కాలక్రమేన ఉమ్మడి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు కావడం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెస్త(గంగపుత్రులు) ముదిరాజ్ సామాజిక వర్గాలకు చెందిన మత్స్యకారులకు సభ్యత్వాలు ఇవ్వాలని ఆనాటి ప్రభుత్వం జీవోల రూపంలో ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గత 12 సంవత్సరాల నుండి నూతన సభ్యత్వాల కోసం పందిళ్ళ పల్లి మత్స్యకారుల వారసులు జిల్లా రాష్ట్రస్థాయి లో దరఖాస్తులు వినతి పత్రాలు అందించి ప్రభుత్వ జీవోలను అనుసరించి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి 50 మందికి జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్ నూతన సభ్యత్వాలు కల్పించిన సంగతి పాఠకులకు జిల్లా యంత్రాంగాలకు మత్స్యకారులకు తెలిసిందే. ఇటీవల పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో నిధుల దుర్వినియోగం ఆపై రికవరీ ఆదేశాలు అమలు కాకపోవటం ఇతర గ్రామాలకు చెందిన మత్స్యకారులే కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి గత కొన్ని సంవత్సరాలుగా చెరువుతోపాటు కొన్ని కుంటలను తమకబంద హస్తాలలో బందీగా చేసుకొని పెత్తనం చెలాయించడంపై పందిళ్ళపల్లి బొప్పారం గాంధీనగర్ కాలనీలకు చెందిన రైతులు స్థానికులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యం. దళారులుగా ( కాంట్రాక్టర్లుగా) చలామణి అవుతున్న కొందరు చెరువు పరిధిలోని గ్రామాలకు చెందిన ప్రజలకు కనీసం కూర చేపలు కూడా పంపిణీ చేయకుండా (అమ్మకాలు) జరుపకుండా వ్యాపారమే పరమావిధిగా భావించి ఇప్పటివరకు 20 సార్లు చేపల వేట కొనసాగించినప్పటికీ పెద్దగా పట్టించుకోలేదని లెక్క చేయకుండా వెళ్లండి అంటూ ప్రవర్తించారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సంఘంలో వారసత్వ సభ్యత్వాలు ఇంటికి ఒకరికి మాత్రమే అవకాశం కల్పించారని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని సమాచారం. ప్రభుత్వ జీవో ప్రకారం గంగపుత్రులు (బెస్త) లేని నేపథ్యంలో పందిళ్ళపల్లి మత్స్య సొసైటీలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు నూతన సభ్యత్వాలు కల్పించాలని స్థానికులు రైతులు కోరుతున్నారు. సుదీర్ఘంగా 12 సంవత్సరాలు సభ్యత్వాలు కోసం జిల్లా రాష్ట్రస్థాయిలో వినతి పత్రాలు దరఖాస్తులు అందించిన నేపథ్యంలో 50 మందికి అవకాశం కల్పించిన జిల్లా అధికారులు పందిళ్ళపల్లి పెద్ద చెరువును సర్వే చేసి రెవెన్యూ రికార్డులను నీటిపారుదల రికార్డులను పరిగణలోకి తీసుకొని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారికి నూతన సభ్యత్వాల కల్పించాలనే డిమాండ్ ఎన్నో ఏళ్ల నుండి వినిపిస్తున్నదని సమాచారం. నూతన సభ్యత్వాలు పొందేందుకు ముదిరాజ్ సామాజిక వర్గానికి యువత జిల్లా రాష్ట్రస్థాయిలో అధికారులను కలిసి వినతి పత్రాలు దరఖాస్తులు అందించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఇది ఇలా ఉండగా పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ లో జరుగుతున్న పరిణామాలను అందిన దరఖాస్తులను పరిశీలించిన జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు మంగళవారం పందిళ్ళపల్లి మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి సభ్యుల అభిప్రాయాలు మెజార్టీ ప్రకారం నిర్ణయాలు తీసుకునేందుకు అధికారులు కసరత్తు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

# ఆ.... రోజుల్లో చల్లని పాత్రలు

- ఏజెన్సీలో కనుమరుగవుతున్న ‘సహజసిద్ధ’ సాంప్రదాయాలు










**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (మే 17):** ఏజెన్సీ ప్రాంతాల్లో (గిరిజన ప్రాంతాల్లో) పూర్వ కాలం నుండి అడవిపై ఆధారపడి బతికే ప్రజల జీవనశైలి ప్రకృతితో ఎంతో ముడిపడి ఉండేది. ఎండాకాలం వచ్చిందంటే చాలు. అడవి తల్లి నమ్ముకుని బతికే గిరిజనులకు ఎండ తీవ్రతను తట్టుకోవడం పెద్ద సవాలే. ఆ రోజుల్లో ఇప్పటిలా ప్లాస్టిక్ బాటిళ్లు, ఫ్రిజ్‌లు లేవు. అయినా సరే, తునికాకు (బీడీ ఆకు), ఇప్పపూలు, వాటి కాయల సేకరణ కోసం తెల్లవారుజామునే అడవిలోకి వెళ్లే కూలీలకు, గిరిజనులకు ప్రకృతి ప్రసాదించిన కొన్ని వస్తువులే చల్లని జీవనధారాలుగా నిలిచేవి. నాటి తరం అడవిబాటలో ఉపయోగించిన ఆ అద్భుతమైన చల్లని పాత్రల విశేషాలు ఇక్కడ చూద్దాం.సొరకాయ బుర్ర (ఆనపకాయ బుర్ర): బాగా పండిన, పెద్ద సొరకాయలను లోపల గుజ్జు తీసేసి, ఎండబెట్టి నీళ్ల సీసా (వాటర్ బాటిల్) లాగా తయారు చేసుకునేవారు. దీనికి పైన ఒక చిన్న రంధ్రం చేసి, కర్ర ముక్కతో లేదా గుడ్డతో మూత పెట్టేవారు. దీనిని భుజానికి తగిలించుకోవడా నికి వీలుగా తాడు కట్టుకునేవారు. అడవిలో ఎంత ఎండ ఉన్నా, ఈ సొరకాయ బుర్రలో ఉండే నీళ్లు ఎంతో చల్లగా, అమృతంలా ఉండేవి. పైగా ఇది చాలా తేలికగా ఉండటం వల్ల దూర ప్రాంతాలకు తీసుకెళ్లడం సులువయ్యేది. మట్టి పాత్రలు(కూజాలు/ ముంతలు): మట్టితో చేసిన చిన్న పాత్రలలో నీటిని తీసుకెళ్లేవారు. మట్టి పాత్రల్లోని సహజసిద్ధమైన రంధ్రాల వల్ల నీరు నిరంతరం చల్లబడుతూ ఉంటుంది. ఎండ తీవ్రతకు వడదెబ్బ తగలకుండా, శరీరానికి అవసరమైన ఖనిజ లవణాలు అందేలా చేయడంలో మట్టి పాత్రల నీరు అద్భుతంగా పనిచేసేది.వెదురు బొంగులు (వెదురు గొట్టాలు):బాగా లావుగా ఉన్న వెదురు కర్రలను (ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో దొరికే పెదవెదురు) కణుపుల దగ్గరకు నరికి, లోపల శుభ్రం చేసి నీటి సీసాలుగా ఉపయోగించేవారు. వీటికి పైన ఆకులతోనో లేదా కర్ర ముక్కతోనో మూత పెట్టేవారు. వెదురు గొట్టాల్లోని నీరు కూడా చాలా సమయం వరకు చల్లగా ఉంటుంది. అంతేకాదు, అడవిలో ముళ్ల పొదల్లో నడుస్తున్నప్పుడు ఇవి పగిలిపోవు, చాలా గట్టిగా ఉంటాయి. మోదుగ ఆకులు, టేకు ఆకులు (దొన్నెలు, పొట్లాలు): అడవిలోకి వెళ్లేటప్పుడు కేవలం నీళ్లే కాకుండా, మధ్యాహ్న భోజనానికి చద్ది అన్నం లేదా అంబలి తీసుకెళ్లేవారు. దీనికోసం పెద్ద పెద్ద మోదుగ ఆకులు లేదా టేకు ఆకులను సేకరించి, వాటిని పుల్లలతో కుట్టి దొన్నెలుగా (గిన్నెల్లాగా) మార్చుకునేవారు.ఈ ఆకుల్లో అన్నం పెట్టుకుని తింటే ఒక రకమైన మంచి సువాసన రావడమే కాకుండా, ఎండకాలంలో ఒంటికి చలవ చేస్తుంది. తిన్న తర్వాత వాటిని అక్కడే పారేసినా అవి ప్రకృతిలో కలిసిపోయేవి.జంతువుల చర్మంతో చేసిన సంచులు(తోలు తిత్తులు): చాలా పాత రోజుల్లో, మరీ దూర ప్రాంతాలకు వెళ్లే వేటగాళ్లు లేదా గిరిజన పెద్దలు మేక లేదా గొర్రె చర్మంతో చేసిన ‘తోలు తిత్తులను’ నీటిని నిల్వ చేయడానికి ఉపయోగించేవారు. ఇందులో ఎక్కువ పరిమాణంలో నీరు పడుతుంది. భుజానికి తగిలించుకుని నడవడానికి ఎంతో వీలుగా ఉండేది. అయితే, కాలక్రమేణా వీటి వాడకం తగ్గిపోయింది. గొడుగులుగా పలాస (మోదుగ) ఆకుల చాపలు / గొంగళ్లు:ఎండ తీవ్రత నుండి తట్టుకోవడానికి, నీళ్ల పాత్రలపై ఎండ పడకుండా చల్లగా ఉంచడానికి మోదుగ ఆకులతో అల్లిన చాపలను లేదా గొంగళ్లను (నల్లటి ఉన్ని గొంగళి) పాత్రల చుట్టూ కప్పి ఉంచేవారు. గొంగళిని తడిపి కుండల మీద లేదా సొరకాయ బుర్రలపై కప్పడం వల్ల లోపల నీరు రోజంతా ఐస్ లాగా చల్లగా ఉండేది.ప్రకృతితో ముడిపడిన ఆరోగ్యం: ఇప్పటిలా ప్లాస్టిక్ బాటిళ్లు లేని ఆ రోజుల్లో, వారు ఉపయోగించిన ఈ పద్ధతులు పర్యావరణానికి ఎంతో మేలు చేయడమే కాకుండా, వారి ఆరోగ్యానికి కూడా రక్షణగా నిలిచాయి. ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు ఎండకు వేడెక్కి విషపూరితంగా మారతాయి, కానీ సొరకాయ బుర్ర, మట్టి పాత్రల్లోని నీరు చలవచేసి ఎండ తీవ్రతను తట్టుకునే శక్తిని ఇచ్చేది. నిజంగా మన పూర్వీకుల సాంప్రదాయాలు, వారి అవగాహన ఎంతో గొప్పవి కదా!

# ఆటోమొబైల్ చలివేంద్రం నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్‌ను అభినందించిన

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**మన సమగ్ర ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి మే 17** పెద్దపల్లి నియోజకవర్గం, :కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఈరోజు పర్యటిస్తున్న సందర్భంగా రోడ్డుమార్గంలో ఆటో డ్రైవర్ సలీమ్ నిర్వహిస్తున్న ఆటోమొబైల్ చలివేంద్రాన్ని గమనించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మండుతున్న ఎండల్లో ప్రయాణికులకు, ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. చిన్న స్థాయిలో అయినప్పటికీ సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు వచ్చి చలివేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆటో డ్రైవర్ సలీమ్ చేస్తున్న సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, సర్పంచ్ సదాశివ్ రెడ్డి, జక్కే రవి, విష్ణువర్ధన్, కుంభం రాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా టాపర్‌గా పి. పూజా ఘనత

- పీఎంశ్రీ టీజీఎంఎస్ షాబాద్ జూనియర్ కళాశాలకు మరో ప్రతిష్ట





**షాబాద్ మే 17( ప్రజావాణి) :**పీఎంశ్రీ టీజీఎంఎస్ షాబాద్ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బీపీసీ విద్యార్థిని పి. పూజా 1000 మార్కులకు గాను 982 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో బీపీసీ గ్రూపులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా టాపర్‌గా నిలిచింది. ఆమె సాధించిన ఈ అరుదైన విజయంతో కళాశాల ప్రతిష్ట మరింత పెరిగింది.ఈ విశిష్ట విజయాన్ని గుర్తిస్తూ అదనపు కలెక్టర్ డా. కిరణ్ మరియు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సుశీంద్ర రావు చేతుల మీదుగా పి. పూజాకు రూ.10,000 నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు విద్యార్థినిని అభినందిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పి. పూజాకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఆమెను ప్రశంసిస్తూ భవిష్యత్తులో వైద్యరంగంలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పీఎంశ్రీ టీజీఎంఎస్ షాబాద్ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన బోధన, ప్రత్యేక అధ్యయన ప్రణాళికల కారణంగానే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు అధ్యాపకులు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.పూజా విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఎంతో కీలకమని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఈ విజయం నిరూపించిందన్నారు.ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం నమోదు చేయడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలువురు విద్యావేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పి. పూజాకు అభినందనలు తెలియజేస్తూ ఆమె భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.
ప్రిన్సిపాల్ పీఎంశ్రీ టీజీఎంఎస్ షాబాద్ జూనియర్ కళాశాల

# ఎఫ్‌సెట్‌లో మెరిసిన రేస్ విద్యార్థులు.

- అద్భుత ఫలితాలతో రేస్ కాలేజీకి రాష్ట్రస్థాయి గుర్తింపు.
- రికార్డు స్థాయిలో క్వాలిఫై అయిన రేస్ విద్యార్థులు.





**కోదాడ, మే 17/ ప్రజావాణి :**ఎఫ్‌సెట్ ఫలితాలలో రేస్ కాలేజీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్కా చరణ్ సాయి 380, ఐ. కృష్ణ చరణ్ 440, సిహెచ్ భాను శంకర్ 1775, డి విజయ్ చరణ్ 2135, సిహెచ్ ఉత్తేజ్ 5231, లేఖనా రెడ్డి 6749, కురువ నవీన్ 7354, వంగవీటి అక్షయ8462,వెంకటదత్త కిరణ్ 9748 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ ఏడాది పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, కాలేజీ నుంచి రికార్డు స్థాయిలో విద్యార్థులు క్వాలిఫై అయ్యారని తెలిపారు.అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట సహకార సంఘం అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాలి

- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని రైతు నాయకుడి డిమాండ్
- స్పందించకుంటే ఈ నెల 27 నుంచి ఆమరణ నిరాహార దీక్ష
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు వినతిపత్రం

**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**వరంగల్ జిల్లా చెన్నారావుపేట సహకార సంఘంలో గత 15 సంవత్సరాలుగా భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణతో పాటు సీబీఐ దర్యాప్తు జరిపించాలని రైతు నాయకుడు గంగిడి కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వరంగల్ డీసీఓతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డిలకు లేఖ ద్వారా వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. చెన్నారావుపేట సహకార సంఘంలో రైతుల నిధులు దుర్వినియోగం అయ్యాయని, బ్యాంకు లావాదేవీల్లో అవకతవకలు, నియామకాల్లో అవినీతి, అభివృద్ధి నిధుల మళ్లింపుపై గతంలో పలుమార్లు మీడియాలో వార్తలు వచ్చినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. సహకార సంఘం నిధులపై పూర్తిస్థాయిలో ఆడిట్ నిర్వహించి, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.?ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం అన్నారు.రైతుల హక్కులు, నిధుల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఈ నెల 27, 28, 30 తేదీలలో చెన్నారావుపేట సహకార సంఘం కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. అమాయక రైతులను ముంచిన అవినీతి తిమింగలాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

# మత్స్యకారుడ్ని మూడేళ్లు బహిష్కరణ

- చెరువులోకి అనుమతించని పక్షాన ఉన్నతాధికారులకు ఫిర్యాదు: సుతారి రమేష్









**మందమర్రి, (మన ప్రజావాణి) మే 17:**మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో నిరుపేద కుటుంబమైన సుతారి రమేష్ అదే ప్రాంతంలోని చెరువులో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నారు. మత్స్యకార సొసైటీ రుసుము 5000 రూపాయలకు గాను 3500 చెల్లించి మిగతా 1500 రూపాయలు చెల్లించలేదని మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు మూడు సంవత్సరాలు సొసైటీ నుంచి బహిష్కరించారు. మత్స్యకారుడు రమేష్ ఊరు చెరువులో చేపలు పడుతూ జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించేవారని తెలిపారు. జీవనాధారం కోల్పోయిన మత్స్య కార్యుడు ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో తమ పొట్ట కొడుతున్నారని సొసైటీ అధ్యక్షులు పై ఆరోపించారు. ఆయన పేదరికం ని దృష్టిలో పెట్టుకొని తిరిగి చెరువులోకి అనుమతించలేని పక్షాన మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్, మత్స్యకార అధికారులకు కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేస్తామని రమేష్ తెలిపారు.

# ప్రవేట్ కళాశాలలు వద్దు....ప్రభుత్వ కళాశాలే ముద్దూ...

- ఏ.ఎం.సి చైర్మన్ వైనాల రాజు.
- ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ప్రజాప్రతిందులు సహకరించాలి.
- కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్.





**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి మే 17:**గ్రామీణ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యానందించే కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరింతగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించాలని కమాన్ పూర్ ఏ.ఎం.సి చైర్మన్ వైనాల రాజు,కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ అన్నారు. మండలంలోని గుండారం గ్రామంలో గల కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిఫాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన ఉమ్మడి కమాన్ పూర్ మండల సర్పంచ్, ఉప సర్పంచులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మౌలిక వసతులతో పాటు ఆధునిక లాబోరేటర్లు,అనుభవజ్నులైన అధ్యాపకులతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేస్తూ ప్రైయివేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతుందన్నారు. తాజాగా డిజిటల్ విద్యాబోధన కూడా అందుబాటులోకి వచ్చిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ఉత్తీర్ణత ఫలితాలు సాధించిన జూనియర్ కళాశాలల్లో కమాన్ పూర్ జూనియర్ కళాశాల 6వ స్థానంలో ఉండడం ఇక్కడ విద్యానందిస్తున్న తీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు.ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పడిన నాటి నుండి ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు పలుమార్లు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో విద్యార్థులు ర్యాంక్లు సాధించిన సందర్భాలు ఉన్నాయన్నారు.కమాన్ పూర్ జూనియర్ కళాశాలలో మరింతగా విద్యార్థుల సంఖ్య పెంపొందించడం, అభివృద్ధి కోసం కమాన్ పూర్ ఉమ్మడి మండల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.అంకిత భావంతో ఉత్తమ విద్యాబోధన అందిస్తున్న అధ్యాపక బృందం పనితీరు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు జంగిలి పోచాలు,రంగు సత్యనారాయణ గౌడ్,రేండ్ల శారద, శిలారపు మల్లయ్య, పల్లె మాధవి నారాయణ, గుమ్మడి శ్రీనివాస్,పొనగంటి కుమార్ లతో పాటు వివిధ గ్రామాల ఉప సర్పంచులు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సున్నిపెంట APSPDCL లో సిబ్బందిని నియమించాలి



**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు మే 17 (ప్రజావాణి )** బిజెపి శ్రీశైలం మండలం సున్నిపెంట కాలనీలో విద్యుత్ సంస్థ అయిన ఏపీ ఎస్పీడీసీఎల్ నందు సిబ్బంది లేకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సున్నిపెంట కాలనీలో అసలే ఎండాకాలం విద్యుత్ సరఫరా కి తీవ్ర అంతరాయం కలుగుతున్నది అయితే సున్నిపెంటలో సుమారు 6500 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, విద్యుత్ సరఫరా తగ్గట్టు సిబ్బంది లేకపోవడంతో కేవలం ఇద్దరితోనే విధులు నిర్వహించే పరిస్థితి ఉన్నది, విద్యుత్ సరఫరాకి సంబంధించి జూనియర్ లైన్మెన్లను కచ్చితంగా నియమించాలని, అంతేకాకుండా రాత్రిపూట ఎక్కువసార్లు విద్యుత్ కి తీవ్ర అంతరాయం కలుగుతుంది, ఈ విషయాన్ని పరిగణలో తీసుకొని సున్నిపెంట ఏపీ ఎస్పీడీసీఎల్ కి సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ ని నియమించాలని ,పెద్ద ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటుచేసి విద్యుత్ అంతరాయం లేకుండా చెయ్యాలని, సిబ్బందిని కూడా కచ్చితంగా నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని , సున్నిపెంటలో కేవలం ఇద్దరు లైన్ మాన్ తోనే విధులు నిర్వర్తిస్తుండటం అదనపు భారం పడుతుందని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి కూడా తీసుకెళ్తామని , ఇప్పటికైనా ఏపీఎస్పీడీసీఎల్ (ఉన్నతాధికారులు) అధికారులు సిబ్బంది నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీశైలం మండల బిజెపి ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులకు విజ్ఞప్తి చేశారుద

# శివరామాలయ నిర్మాణానికి రూ.10,016 విరాళం



**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామ శ్రీ శివరామాలయ క్షేత్ర నిర్మాణానికి గ్రామస్థుడు మరాఠి కట్టయ్య తన వంతు సహాయంగా రూ.10,016/- పది వేల పదహారు రూపాయలు నగదును మొదటి చందాగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బుర సుదర్శన్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భక్తులు తమకు తోచిన ఆర్థిక సాయం అందించి పుణ్యకార్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని పల్లకీ ఉత్సవంలి



**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 17 ( ప్రజావాణి ):**లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.05.2026) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించనున్నది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించబడతాయి. చివరకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడుతుంది.

# ఆర్టీసీ డిపో ముందు మహిళా సంఘాల ధర్నా





**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**మండల కేంద్రంలోని అమీనాబాద్ రూట్‌లో బస్సు సర్వీసులు పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆర్టీసీ డిపో ముందు మహిళా సంఘాలు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గత రెండేళ్లుగా ఎనిమిది గ్రామాల ప్రజలు వినతులు ఇస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో, ఒకరు పెట్రోల్‌తో ఆత్మబలిదానానికి యత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. సమయపాలన లేని బస్సుల వల్ల ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చీకటి వెంకన్న, రజిత, సరిత ఆవేదన వ్యక్తం చేశారు. గంటపాటు జరిగిన ఈ ధర్నాకు పోలీసులు చేరుకోగా, రెండు రోజుల్లో అదనపు ట్రిప్పులు నడుపుతామని డీఎం హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న సర్పంచ్‌లు, మహిళలు, దాసరి నరేష్, నల్లాల సదయ్యలకు వెంకన్న కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ సౌకర్యం కోసం అందరూ బస్సు ప్రయాణం చేయాలని కోరారు.

# నూకల వెంకటమ్మను పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు.



**మన ప్రజావాణి. మండల ప్రతినిధి.** మంతిని మండలంలోని ఎ కలాసపూర్ గ్రామంలో ఉపాధి హామీపని చేసే నూకల వెంకటమ్మ ప్రమాదానికి గురై చేయి విరగడం జరిగింది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వెంకటమమ్మను ప్రజా సంఘాల నాయకులు ఈరోజు పరామర్శించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ప్రమాదాలు జరిగినప్పుడు కేంద్రం ఆదుకోవా లని ప్రమాద బీమా కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మంతని లింగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ

- 2008-2009 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ఇల్లంతకుంట /ప్రజావాణి:** ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి ఎక్స్ రోడ్ గాలిపెల్లి గ్రామంలో 2008-2009 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కారాస్పాండెంట్ సుదగోని రమేష్, ప్రిన్సిపాల్ సుదగోని కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా కలుసుకొని పాత అనుభవాలను పంచుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, తిరుపతి, సంజీవ్, సంతోష్ పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సాయి హిల్స్ కాలనీ సైన్ బోర్డ్ ఏర్పాటు

● ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి




**మేడిపల్లి మే 17( మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ పరిధిలో మేడిపల్లి డివిజన్ సాయి హిల్స్ కాలనీ లో అగస్త్య బయోమెడికల్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ పంతం భానుశేఖర్ ఏర్పాటు చేసిన కాలనీ సైన్ బోర్డ్ లను మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూదన్, కార్యదర్శి మోహన్ రెడ్డి, విహారిక కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రెడ్డి,విజయ్ కాలనీ పెద్దలు సత్యనారాయణ, మహేందర్, శ్రవణ్, వేణుగోపాల్,శోభన్ బాబు,రాజేశ్వరి, శైలేష్ రెడ్డి, రామాంజనేయరెడ్డి భాను, రాజేందర్,రఘురామ్, శ్రీకాంత్,జోసెఫ్ రెడ్డి,హరి, రాజు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్‌చెడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి** మండల పరిధిలోని అక్కల్‌చెడ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ చిట్టె రవి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, ఉప సర్పంచ్ కక్కేర్ల రజిత శ్రీను, సొసైటీ డైరెక్టర్లు నారాయణరెడ్డి, మహేందర్ రెడ్డి, నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ పెద్ద వీరు, లావుడ్యా వెంకన్న, వార్డు సభ్యులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు




**నంద్యాల జిల్లా శ్రీశైలం మే 17 (ప్రజావాణి):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (17.05.2026) శ్రీమతి స్వర్ణలత మరియు వారి బృందం, సంగారెడ్డి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, తాండవ నృత్యకరి, ఓం నమశ్శివాయ, శివపంచాక్షరీస్తోత్రం తదితర గీతాలకు శ్రీవర్ష, భవ్యశ్రీ, సహస్ర, శ్రీనిత్య, మన్విత, విష్ణుప్రియ, సాత్విక, చైత్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అంగన్‌వాడీ హెల్పర్ జంగిలి రామ మృతి



**చెన్నారావుపేట మే 17 ప్రజావాణి :**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ జంగిలి రామ (50) అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. గ్రామంలో చిన్నారులు, గర్భిణుల సంక్షేమం కోసం ఆమె అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, ఆమె భర్త కుమారస్వామి 20 ఏళ్ల క్రితమే మరణించగా ప్రస్తుతం వారికి కుమార్తె తేజ (25) ఉంది. అంగన్‌వాడీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మృతురాలి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అందాల్సిన మిగతా లబ్ధిని కూడా ఇప్పించి, అనాథగా మిగిలిన కుమార్తెను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రగతి జూనియర్ కాలేజ్ లో అత్యధిక మార్కులు సాధించిన సంగారెడ్డి విద్యా భారతి హై స్కూల్ విద్యార్థిని



**మన సమగ్ర ప్రజావాణి మే 17 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిస్థానిక కళాశాలకు చెందిన విద్యార్థిని ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు 918 సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన ఆమెను అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు. ప్రతిరోజూ పట్టుదలతో చదువుతూ లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు సాగిన ఆమె, అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "విద్యార్థిని సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది. క్రమశిక్షణ, కృషి ఉంటే ఎవరైనా విజయాన్ని అందుకోవచ్చు అని అన్నారు.

# ఘనంగా జూపాక గ్రామంలో పోచమ్మ తల్లి కి మొక్కులు చెల్లించిన గౌడ సంఘం కులస్తులు

● అత్యంత వైభవంగా జరిగాయి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో

**జమ్మికుంట మే 17 (ప్రజావాణి):**హుజూరాబాద్ మండలం జూపాక గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయిగౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నుంచే జూపాక గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది సాంప్రదాయ దుస్తులు ధరించిన



మహిళలు నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ల మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు ఊరేగింపు పొడవునా శివసత్తుల పూనకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయిఅనంతరం ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి కుండల్లో తెచ్చిన బోనం నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ ఉత్సవాల్లో గౌడ సంఘం నాయకులు మహిళలు యువకులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

● రాయపోల్ సర్పంచ్
● మాసంపల్లి రాజు.-

**రాయపోల్. మే17 ( ప్రజావాణి ):**పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలోని విద్యా వారోత్సవాల సందర్భంగా రాయపోల్ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం చేయడం జరిగిందని రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు



సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025--26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు సన్మానం చేసి అభినందించడం జరిగిందన్నారు. ప్రథమ స్థానం సాధించిన సీహెచ్. సంపత్ 527, ద్వితీయ స్థానం ఐ. యుగేందర్ 523, తృతీయ స్థానం ఎం.శృతి 522 మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. అనంతరం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మర్మాముల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి మాక్ యూఎన్ఓ లో రాయపోల్ పీఎం శ్రీ పాఠశాల విద్యార్థిని పి. పూజ ఉత్తమ ప్రతిభా కనబరిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు.

● ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు.

**రాయపోల్. మే 17( ప్రజావాణి):**రాష్ట్ర స్థాయి మాక్ యూఎన్ఓ లో రాయపోల్ పీఎం శ్రీ పాఠశాల విద్యార్థిని పి. పూజ ఉత్తమ ప్రతిభా కనబరిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం టిజిఐఆర్డి ఆడిటోరియం రాజేంద్రనగర్, హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాక్ యూఎన్ఓ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని పి. పూజ పాల్గొని విశేష ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పి. పూజ ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ దేశ ప్రతినిధిగా వ్యవహరించింది. డిసార్మమెంట్



అండ్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ కమిటీ సభ్యురాలిగా "నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రత" అనే కీలక అంశంపై తన అభిప్రాయాలను సమర్థవంతంగా వెల్లడించిందన్నారు. ఆమె ప్రసంగం సభలోని నిర్వాహకులు, ఉపాధ్యాయులు మరియు ఇతర పాఠశాలల ప్రతినిధుల ప్రశంసలు పొందారు. అంతర్జాతీయ అంశాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వక్తృత్వ నైపుణ్యాలు, విశ్లేషణా సామర్థ్యాలను వెలికితీసే వేదికగా నిలిచిందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని పి. పూజను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# రాయపోల్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు

**రాయపోల్. మే 17.( ప్రజావాణి):**సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నిశాంత్ రెడ్డి కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుని పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థి నిశాంత్ రెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ పీఎం శ్రీ పాఠశాల విద్యార్థి నిశాంత్ రెడ్డి




రూపొందించిన "మొక్కజొన్న పొట్టు నుండి బయో ప్లాస్టిక్ తయారీ" అనే వినూత్న ప్రాజెక్టు ఇటీవల నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో విశేష ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఈ ఆవిష్కరణను పలువురు విద్యావేత్తలు ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. విద్యార్థి ప్రతిభకు గుర్తింపుగా జిల్లా స్థాయిలో ప్రశంసా పత్రం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని ఆయన తెలిపారు. నిశాంత్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# నిద్ర రావడం లేదని రాత్రి పూట మెలటోనిన్ సప్లిమెంట్లను వాడుతున్నారా..? అయితే జాగ్రత్త..!

ఆధునిక జీవనశైలి కారణంగా నిద్ర సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒత్తిడి, ఎక్కువసేపు మొబైల్, స్క్రీన్‌ల వినియోగం, రాత్రివేళల్లో కృత్రిమ వెలుతురు వంటి కారణాలతో చాలామంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో త్వరగా నిద్ర పట్టేందుకు మెలటోనిన్ సప్లిమెంట్ల వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే వీటిని ఎక్కువకాలం వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్ అనేది మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్. ఇది నిద్ర–మెలకువ చక్రాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెలటోనిన్ సప్లిమెంట్లు ఈ సహజ హార్మోన్‌లా పనిచేసి శరీరానికి విశ్రాంతి సమయం వచ్చిందని సంకేతం ఇస్తాయి. దీంతో త్వరగా నిద్ర పట్టేందుకు, నిద్ర నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడతాయి. సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం..అయితే నిద్ర సమస్యలు ఎక్కువ కావడంతో చాలామంది మెలటోనిన్‌ను అధికంగా లేదా నిరంతరం వినియోగించడం ప్రారంభిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడితే శరీరంలోని సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్‌ను ఎక్కువకాలం వాడటం వల్ల పగటి సమయంలో మత్తుగా ఉండటం, తలనొప్పి, తల తిరగడం, మెదడు మందగించినట్టుగా అనిపించడం వంటి సమస్యలు రావచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో అలసట, ఏకాగ్రత లోపం కూడా కనిపిస్తాయి. అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా మెలటోనిన్ వాడితే




శరీరంలో సహజంగా మెలటోనిన్ ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా సప్లిమెంట్లు ఆపిన తరువాత సహజంగా నిద్రపోవడం మరింత కష్టమయ్యే ప్రమాదం ఉంటుంది. అలాగే నిద్ర సమయం పెరిగినా, నిద్ర నాణ్యత తగ్గిపోతుందని చెబుతున్నారు.

తాత్కాలిక పరిష్కారం మాత్రమే..మెలటోనిన్‌ను తాత్కాలిక పరిష్కారంగా మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా 2 నుంచి 6 వారాల మధ్య మాత్రమే వాడటం మంచిదని పేర్కొంటున్నారు. నిద్ర సమస్యలు తగ్గిన తరువాత వీటిని ఆపేయాలని సూచిస్తున్నారు. మెలటోనిన్ తీసుకున్న తరువాత మత్తు ఎక్కువగా ఉండటం, అలసట, విచిత్రమైన కలలు రావడం లేదా ఎలాంటి ప్రయోజనం కనిపించకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వినియోగం నిలిపివేయాలని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమికి కారణమయ్యే ఒత్తిడి, ఆందోళన, చెడు నిద్ర అలవాట్లు వంటి మూల కారణాలను కూడా పరిష్కరించడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువకాలంగా మెలటోనిన్ వాడుతున్నవారు ఒక్కసారిగా ఆపకుండా మోతాదును క్రమంగా తగ్గించడం మంచిదని చెబుతున్నారు. మెలటోనిన్‌ను వాడేటప్పుడు తక్కువ మోతాదుతో ప్రారంభించి, నిద్రకు అరగంట నుంచి గంట ముందు తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర సమస్యలు కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించడం అవసరమని హెచ్చరిస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ప్రియుడి ప్లాన్‌తోనే 'కల్పన దోపిడీ కథా చిత్రమ్'

హైదరాబాద్: హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజ హత్య కేసులో ప్రధాన నిందితురాలు కల్పన నేపాల్ చేరినట్టు పోలీసులు అంచనాకు వచ్చారు. పుణెలో ఆమె ప్రియుడు వికాస్ ప్లాన్ ప్రకారం కల్పన దోపిడీకి పాల్పడినట్టు నిర్ధారణకు వచ్చారు. ప్రశాసన్‌నగర్‌లోని విశ్రాంత ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య తనూజను హత్య చేసి ఇంట్లో దోపిడీకి పాల్పడిన ఘటన సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హైదరాబాద్ నగర పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలతో నిందితుల కోసం వేట ప్రారంభించారు. హైదరాబాద్‌లో కలకలం రేపిన జూబ్లీహిల్స్?లోని విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య హత్య దోపిడీ కేసులో నేపాలీ ముఠా కోసం పోలీసుల గాలింపు కొనసాగుతూనే ఉంది. కేసు దర్యాప్తులో భాగంగా విస్తు పోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రధాన నిందితురాలు కల్పన అతని ప్రియుడి పథకం ప్రకారమే దోపిడీ చేసినట్లు గుర్తించారు. దోపిడీ అనంతరం పవర్లైనా కల్పన నేపాల్ చేరినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముంబయిలో ఒకరిని అదుపులోకి : సీపీ సజ్జనర్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ రఘునాథ్, అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు సారథ్యంలో 12 పోలీసు బృందాలు సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను విశ్లేషిస్తూ



నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పుణె, ముంబయి, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల్లోని రైల్వేస్టేషన్లు, నేపాల్ పౌరులు ఉండే ప్రాంతాలను జల్లెడ పట్టారు. దోపిడీలో పాల్గొన్న నిందితుల్లో ఒకరైన సునీల్‌ను ముంబయిలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అతడి నుంచి కీలక సమాచారం సేకరించినట్టు తెలిసింది. పుణెలో ఉండే కల్పన ప్రియుడు వికాస్ ఆదేశాలతోనే దోపిడీ పథకం రచించి అమలు చేసినట్టు నిర్ధారణకు వచ్చారు. నేపాల్ నుంచి ఉపాధి కోసం కల్పన పుణెకు వచ్చింది. అక్కడ కొంతకాలం ఇళ్లల్లో పనిచేసింది. అక్కడ పరిచయమైన వికాస్‌తో సన్నిహితంగా మెలిగింది. 8 నెలల క్రితం వినయ్ రంజన్ రే ఇంట్లో పనిచేస్తున్న నేపాలీ మహిళ బంధువుల ఇంటికి వెళ్తూ కల్పనను ఇక్కడ పనిలోకి కుదుర్చింది. అప్పటి నుంచి ఇంటిపని చేస్తూ నమ్మకంగానే నటించింది. ఇటీవల వికాస్ ఫోన్‌కాల్‌తో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఆమె పనిచేస్తున్న ఇంటి వాతావరణం, కుటుంబసభ్యుల గురించి వివరాలు తెలుసుకున్నాడు. ఆ ఇంట్లో దొంగతనం చేసేందుకు అనువైన పరిస్థితి గురించి ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆమెకు దిశానిర్దేశం చేశాడు. ఒకరికొకరు పరిచయం లేకుండా : యజమాని ఇంట్లో లేని సమయంలో పథకం అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దానిలో భాగంగానే వినయ్ రంజన్ రే బెంగళూరు వెళ్లటాన్ని అవకాశంగా మలచుకున్నారు. దోపిడీకి కొద్దిరోజులు ముందుగానే పుణె, ముంబయి, బెంగళూరుల్లో వంటి నగరాల్లో ఉంటున్న 8 మంది నేపాలీ యువకులను హైదరాబాద్ చేరుకునే విధంగా ఏర్పాటు చేశారు. వీరంతా నేపాల్ నుంచి వచ్చినా ఒకరికొకరు పరిచయం లేని వీరంతా ముఠాగా ఏర్పడ్డారు. 9 మంది కలిసి జూబ్లీహిల్స్?లోని ప్రశాసన్‌నగర్ ప్రాంతంలో ముందస్తుగానే రెక్కీ నిర్వహించారు. దొంగతనం చేశాక ఎట్నుంచి ఎలా పారిపోవాలనే అంశంపై చర్చించుకున్నట్టు సమాచారం. దోపిడీకి పాల్పడ్డాక 9 మంది కలిసి జూబ్లీహిల్స్‌లో ఆటో ఎక్కి నాంపల్లి రైల్వేస్టేషన్ చేరారు. తెలంగాణ ఎక్స్‌ప్రెస్ ఎక్కి కాజీపేట్ రైల్వేస్టేషన్‌లో దిగారు. అక్కడ నుంచి బయటకు వచ్చారు. సెల్‌ఫోన్లు పగలగొట్టి ఆధారాల్లేకుండా జాగ్రత్త పడ్డారు. కొట్టేసిన సొత్తును వాటాలుగా పంచుకున్నారు. అనంతరం కాజీపేట రైల్వేస్టేషన్‌కు చేరారు. నాలుగైదు రైళ్లలోకి ఎక్కి కిందకు దిగారు. అప్పటి వరకు కలిసే ఉన్న వీరంతా వేర్వేరు విడిపోయి తలోదిక్కు పరార్? అయ్యారు. ఫేస్?బుక్ మెస్సెంజర్ ద్వారా మంతనాలు సాగించుకుంటూ యూపీ -నేపాల్ సరిహద్దు ద్వారా పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారు. 8 మందిలో ముగ్గురు కరుడుగట్టిన నేరస్థులు : ముఠా సభ్యుల్లో ఒకరైన సునీల్ ముంబయిలో ఉన్న భార్యతో కలసి పారిపోయేందుకు సిద్ధమవుతుండగా పోలీసులు చుట్టుముట్టినట్టు తెలిసింది. పోలీసులపై దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన నిందితుడి పట్టుకుని హైదరాబాద్ తరలించినట్టు సమాచారం. దోపిడీలో పాల్గొన్న వారితో తనకు పరిచయం లేదని హైదరాబాద్‌లోనే వారిని తొలిసారి చూసినట్టు చెప్పటం పోలీసులు విస్మయానికి గురిచేసినట్టు సమాచారం. ప్రధాన నిందితురాలు కల్పనపై నేరచరిత్ర లేనట్టు ప్రాథమికంగా గుర్తించారు. మిగిలిన 8 మందిలో ముగ్గురు కరుడుగట్టిన నేరస్తులుగా పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్టు తేల్చారు. హైదరాబాద్‌లో దోపిడీ పథకం పూర్తయినట్టు తెలియగానే వికాస్ కూడా పుణె నుంచి నేపాల్ పారిపోయినట్టు తెలిసింది.

## అటవీ సంపదను దోచుకుంటున్నారు.. ఆదివాసీలను వదిలేశారు: ప్రొఫెసర్ హరగోపాల్.



హనుమకొండ: భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నారని పౌర హక్కుల ఉద్యమ నేత, ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివాసీల చరిత్ర అంతా పోరాటమయం అని చెప్పారు. అడవులను కాపాడేందుకు వారు ఇప్పటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. హనుమకొండలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఐక్యత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట నారాయణ, ఆదివాసీ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్, ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.. ఆదివాసీల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని అన్నారు. అభివృద్ధి కంటే అణచివేతనే కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి హామీలు ఇచ్చారే కానీ, పాలకులు ఏనాడూ వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. అటవీ సంపదను దోచుకుపోతున్న వారే తప్ప, ఆదివాసీలకు భరోసా ఇచ్చే వారు లేకుండా పోతున్నారని చెప్పారు. ఖనిజ సంపదను తరలించుకుపోతున్నారే కానీ, అడవి బిడ్డల అభ్యున్నతిని విస్మరిస్తున్నారని హరగోపాల్ మండి పడ్డారు. పెట్టుబడిదారులకు పాలకులు కొమ్ముకాస్తున్నారని, ఆదివాసీలను అణచివేతకు గురిచే స్తున్నారని ఆగ్రహించారు. ఆదివాసీలం దరూ ఎలాంటి స్వార్థం లేని వారని, అందుకే అడ వులు అంతరించిపోకుండా కాపాడుతున్నా రని ఆయన పేర్కొన్నారు. సమస్యల పరిష్కారా నికి ఆదివాసీలు అందరూ సంఘటితమై పాలకులను నిలదీయాలని ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు.

## మళ్లీ తెరపైకి 'ఐబొమ్మ'.. ఫిలించాంబర్ ఫిర్యాదుతో కలకలం

హైదరాబాద్, మే 17 : తెలుగు సినీ పరిశ్రమను మరోసారి కలవరపెడుతూ 'ఐ బొమ్మ' వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. పై రసీ వెబ్‌సైట్ల ద్వారా కొత్త సినిమాలను అక్ర మంగా విడుదల చేస్తున్నారంటూ ఫిలిం ఛాం బర్ (ఆదివారం) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ముఖ్యంగా 'ఐ బొమ్మ', 'బప్పం టీవీ' పేర్లతో నడుస్తున్న వెబ్‌సైట్లు తాజా గా విడుదలైన పలు సినిమాలను ఆన్‌లైన్‌లో లీక్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేప థ్యంలో ఫిలిం ఛాంబర్ అధికారికంగా ఫిర్యాదు చేయగా, సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సినిమా పరిశ్రమకు భారీ నష్టం కలిగించేలా పైరసీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సినీవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నాకు ఎలాంటి సంబంధం లేదు: రవిఇదిలా ఉంటే, గతంలో 'ఐ బొమ్మ' పేరుతో సంబంధం ఉన్నట్లు ప్రచారం జరిగిన ఇమంది రవి అనే వ్యక్తి స్పందించారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తన పేరును, 'ఐ బొమ్మ' బ్రాండ్‌ను దుర్వినియోగం చేస్తూ కొందరు నేరగాళ్లు కొత్త వెబ్‌సైట్‌ను సృష్టించారని ఆరోపించారు. ఇటీవల విడుదలైన పలు తెలుగు సినిమాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడంతో నిర్మాతలు, దర్శకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో




తెరకెక్కిన సినిమాలు థియేటర్లలో విడుదలైన కొద్ది గంటల్లోనే పైరసీ వెబ్‌సైట్లలో కనిపించడం వల్ల కలెక్షన్లపై ప్రభావం పడుతోందని సినీ పరిశ్రమ చెబుతోంది. పోలీసుల చర్యలు.. సైబర్ క్రైమ్ పోలీసులు ప్రస్తుతం 'ఐ బొమ్మ' , 'బప్పం టీవీ' వెబ్‌సైట్ల నిర్వాహకులను గుర్తించే పనిలో ఉన్నారు. ఈ సర్వర్లు ఎక్కడ నుంచి ఆపరేట్ అవుతున్నాయి?, వెబ్‌సైట్ల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. సినీ పరిశ్రమ ప్రతినిధులు పైరసీని అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరోవైపు ప్రేక్షకులు కూడా థియేటర్లలో లేదా అధికారిక ఓటీటీ వేదికల్లోనే సినిమాలు చూడాలని సినీ వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# ఇంటింటికీ వచ్చి 'సర్' ఎన్యుమరేషన్ ఏయే వివరాలు అడుగుతారో తెలుసా

హైదరాబాద్: తెలంగాణలో చేపట్టే ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా జూన్ 25 నుంచి జులై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారు. ఒక్కో ఓటరు రెండు ఫారాల్లో తమ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. వీటిని ఆధార ంగా చేసుకుని ఓటర్ల జాబితాలో పేరును చేరు స్తారు. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌లు ఈ ఎన్యుమరేషన్ ఫారం వివరాలను ఈ విధంగా పొందుపరిచారు. ఫామ్ నింపండిలా : ఓటరు పేరు, చిరునామా, పార్ట్ నంబరు, శాసనసభ లేదా పార్లమెంట్ నియోజకవర్గ వివరాలు, ఎపిక్ నంబరు, సీరియల్ నంబరు, ఓటరు పాత ఫొటో, క్యూఆర్ కోడ్ ముందే ముద్రించి ఉంటాయి. ఓటరు పాత ఫొటో (ముద్రించి ఉన్న) పక్కన ఓటరు ప్రస్తుత తాజా ఫొటోను అతికించాల్సి ఉంటుంది. మొదటి కాలమ్?లో 2002 ఎస్ఐఆర్‌లో ఓటరు జాబితాలోని ఓటరు వివరాలు అందించాలి. వ్యక్తి పేరు, ఎపిక్ నంబరు, రాష్ట్రం, జిల్లా, శాసనసభ నియోజకవర్గం, సీరియల్ నంబరు, పార్ట్ నంబరును తెలిపాలి. రెండో కాలమ్‌లో ఓటరుకు మొదటి కాలమ్‌లో ఓటరుతో (గత ఎస్ఐఆర్ జాబితాలో పేరున్న) ఉన్న బంధం



గురించి వివరించాలి. తర్వాత కాలమ్‌లో ఓటరు పుట్టిన తేదీ వివరాలు, ఆధార్ నంబరు (ఆప్షనల్), వ్యక్తి ఫోన్? నంబరు, తల్లి పేరు, తల్లి ఎపిక్ నంబరు (తెలిస్తే), తర్వాత తండ్రి పేరు, తండ్రి ఎపిక్ నంబరు (తెలిస్తే), భాగస్వామి పేరు (భార్య లేదా భర్త), భాగస్వామి ఎపిక్ నంబరు (తెలిస్తే) వివరాలను అందించాలి. ఇదే తరహాలో రెండో ఫారంను కూడా నింపాలి. వీటిలో ఒకటి రసీదుగా మన వద్దే ఉంచుకోవాలి. మరొకటి బీఎల్‌వో అధికారికి అందజేయాలి. ముందే పత్రాలు అవసరం లేదు : ఎన్యుమరేషన్? సమయంలో బీఎల్‌వోలకు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదు. జులై 31న ముసాయిదా జాబితా ముద్రించిన తర్వాత అధికారులకు ఓటరుపై ఏమైనా అనుమానం కలిగితే నోటీసులు జారీ చేస్తారు. ఈ రకంగా నోటీస్ జారీ చేస్తే అప్పుడు అర్హతను నిరూపించుక జారీ చేస్తే అప్పుడు అర్హతను నిరూపించుక ునేందుకు సంబంధిత పత్రాలను చూపించాలి. ఈసీఐ సూచించిన గుర్తింపు పత్రాలు ఇలా ఉన్నాయి. గుర్తింపు పత్రాలివే :ఉద్యోగులు లేదా పెన్షనర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు/ పీఎస్‌యూలు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ పేమెంట్? ఆర్డర్? (పీపీవో)01-07-1987కు ముందు ప్రభుత్వ సంస్థలు / పోస్టుఆఫీసులు / ఎల్ఐసీ / బ్యాంకులు / స్థానిక సంస్థలు అందిచే గుర్తింపు పత్రాలుప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన జనన ధ్రువీకరణ పత్రంపాస్‌పోర్టుగుర్తంపు పొందిన బోర్డులు/ విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ లేదా ఇతర విద్యార్హత పత్రాలుసంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రంఅటవీహక్కుల పత్రంకుల ధ్రువీకరణ పత్రంజాతీయ పౌర పట్టిక (ఎక్కడైనా అమలులో ఉంటే)స్థానిక సంస్థలు లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఫ్యామిలీ రిజిస్టర్‌పత్రంప్రభుత్వం కేటాయించిన భూమి/ ఇంటి పత్రాలుఆధార్? కార్డు (కమిషన నిర్దేశించిన నిబంధనలు వర్తిస్తాయి) అక్రమ ఓటర్లకు 'సర్'తో చెక్ : చివరి సారిగా 2002లో సర్ సర్వే నిర్వహించారు. నాటి ఓటరు జాబితాను ప్రక్షాళన చేశారు. ఇదే రీతిలో ఓటు హక్కు కలిగి ఉన్న అక్రమ వలసదారులు, శరణార్థులు, విదేశీయులను ఓటరు జాబితా నుంచి తొలగిస్తారు. వీరితో పాటు ఒకే వ్యక్తి స్వగ్రామంతో పాటు రాజధాని నగరంలోనూ లేదా దేశంలో ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉంటే అలాంటి వారిని ఓటరు లిస్టు నుంచి తొలగిస్తారు. ఇలా అక్రమంగా ఓటరుగా గుర్తింపు పొందిన 'సర్'తో చెక్ పెట్టవచ్చు.

## తెలంగాణకు హీట్‌వేవ్ అలర్ట్ : రానున్న 5 రోజులు నిప్పుల కొలిమే

హైదరాబాద్: తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. కాగా రానున్న ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అధిక ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాలకు రెడ్? అలర్ట్? జారీ చేశారు. ఇవాళ 16 జిల్లాల్లో 41 నుంచి 44 మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్? జారీ చేసింది. ఆ జిల్లాలకు రెడ్? అలర్ట్ జారీ : బంగాళాఖాతంలో నెలకొన్న గాలి విచ్ఛిన్నతితో రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు వడగాలుల ప్రభావంతో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశంతో ఆదిలాబాద్?, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను జారీ చేశారు. రాష్ట్రంలో సోమవారం 41 నుంచి 44 మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఈ మేరకు కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్-మాల్కాజిగిరి, జనగామ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, ఖమ్మం, నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. బయటకు వెళ్తున్నారా డాక్టర్ల సూచనలు ఇవే :ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ లేదా టవల్‌ను తలకు కట్టుకోవాలి. ముక్కు, చెవుల ద్వారా వేడి గాలి లోపలికి వెళ్లకుండా ఉండే విధంగా కట్టుకోవాలి. నూలు వస్త్రాలను ధరించాలి. గర్భిణులు, పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాల రోగాలతో సతమతమవు తున్న వారు జాగ్రత్తలు పాటించడం మంచిది. రేకుల ఇండ్లో నివాసం ఉంటున్న వారు, వేడి గాలులు నేరుగా ఇళ్లలోకి వచ్చేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రేకులపై గడ్డి లేదా జనపనార సంచులను వేసి వేడిని తగ్గించుకోవాలిఎండ తీవ్రతకు చెమటతో పాటు శరీరంలోని ఎలక్ట్రోలై ట్స్ అధికంగా పోతుంటాయి. ఫలితంగా అలసటతో పాటు అస్వస్థత కలుగుతుంది. అందువల్ల వీలైనంత ఎక్కువగా నీరు తీసుకోవాలి. కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, నీరు తీసుకోడం ఉత్తమం. నిమ్మరసం ఉప్పు, చక్కెర కలిపి తాగొచ్చు. వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి తల నుంచి కాళ్ల వరకు తడి గుడ్డతో పూర్తిగా తుడవాలి. పేషెంట్?కు గాలి ఆడేవిధంగా చూడాలి. కొంత తేరుకున్న తర్వాత ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి హాస్పిటల్‌కు తీసుకువెళ్లాలి. ఎవరైనా వాంతులు, విరేచనాలతో బాధపడుతుంటే వారిని వెంటనే హాస్పిటల్?కు తరలించాలి. కొన్ని రక్తపోటు మందులతో మూత్ర విసర్జన అధికంగా ఉంటుంది. మూత్రం ద్వారా కూడా సోడియం, పొటాషియం తదితర లవణాలు బయటకు వెళ్తూ ఉంటాయి. వీరు నీరు ఎక్కువగా తీసుకోవాలి. పైన వివరించిన జాగ్రత్తలు పాటిం చడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా కాపాడుకోవచ్చు.

## జూన్ 2 నుంచి కొత్త పెన్షన్లు



నల్లగొండ, మే 17 : ఈ ఏడాది జూన్ 2వ తేదీ నుంచి కొత్త పెన్షన్లను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ ఎస్ హయాంలో ఒక్క పెన్షన్ కూడా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈరోజు (ఆదివారం) మిర్యాలగూడలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడి రెక్క శౌరి అంత్యక్రియలో పాల్గొని నివాళులు అర్పించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలులో తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో అందించి పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మిర్యాలగూడ, నకిరేకల్‌లలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేస్తామని.. ఇందుకు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కార్మికుల రక్షణ కోసం ఆయా ఫ్యాక్టరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఫార్మారంగంలో ప్రమాదాల నివారణకు నూతన విధివిధానాల ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా వైష్ణవి హత్య కేసు.. నిందితుడి మృతి

మహబూబ్‌నగర్ జిల్లా, మే 17 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో చోటుచేసుకున్న ఘటన విషాదాన్ని మిగిల్చింది. వైష్ణవి(24) అనే యువతిని (శనివారం) రాత్రి గొంతుకోసి హత్య చేసిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యువతిని హత్య చేసిన అనంతరం అక్కడే ఉన్న ప్రజలు ఆగ్రహంతో నిందితుడిపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వైష్ణవి హత్యకు గల కారణాలు ఏమిటి?, ఇద్దరి మధ్య పరిచయం ఏమైనా ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. యువతి

## తెలంగాణ ఎప్‌సెట్ 2026 ఫలితాలు విడుదల.

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యా యి. హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అధికారు లు ఈ ఫలితాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ఉన్నత విద్యామ ండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ



కమిషనర్ శ్రీదేవసేన బటన్ నొక్కి ఫలితాలను, విద్యార్థుల సాధించిన ర్యాంకులను విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఎం. రిషి ఫస్ట్ ర్యాంకు, హైదరాబాద్ మూసాపేటకు చెందిన అన్న రెండో ర్యాంకు , కడపకు చెందిన వంశీధర్ రెడ్డి మూడో ర్యాంకు సాధించినట్లు అధికారులు తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ముకరం అహ్మద్ (హైదరాబాద్) ఫస్ట్ ర్యాంక్, తాడురి సాయి వెంకట్ (ఎల్బీనగర్) రెండో ర్యాంకు, సాహితి (రంగారెడ్డి) మూడో ర్యాంకు సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశాలకు మే 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించారు.

# అమరావతి కొత్త స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందా.. ఓహో అసలు సంగతి అదన్నమాట!

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమ రావతిని నేషనల్ హైవే 16కు కనెక్ట్ చేసేందుకు బకింగ్ హామ్ కెనాల్‌పై స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఈ బ్రిడ్జిని ఈ ఫిబ్రవరికి పూర్తిచేయాలనుకున్నా సాధ్యపడలేదు.. అయితే త్వరలోనే పూర్తి చేస్తామంటున్నారు. ఇంతలో స్టీల్ బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వార్తలొచ్చాయి. ఈ బ్రిడ్జికి సంబంధించి రెండో వంతెన మధ్యలో గడ్డర్లు ఉండాల్సిన దానికంటే ఎక్కువగా ఒంగిపోయాయని ప్రచారం జరుగుతోంది. గడ్డర్లు వంకర ఉన్నచోట్ల తొలగించి మళ్లీ బిగించి శ్లాబు వేస్తామని చెబుతున్నారుస్టీల్ బ్రిడ్జి గడ్డర్లు ఒరిగిపోయాయంటూ జరుగుతున్న ప్రచారంపై ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) స్పందించింది. బ్రిడ్జి ఒరిగిపోయిందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని క్లారిటీ ఇచ్చారు. ఈ స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో ప్రత్యేక సాంకేతిక విధానాలతో పొడవైన గడ్డర్లను తయారుచేసి జాయింట్ చేస్తారని ఏడీసీఎల్ తెలిపింది. గడ్డర్లకు సంబంధించి ఇంజినీరింగ్ ప్రమాణాలకు తగిన



విధంగా చిన్న సవరణలు మాత్రమే చేపట్టినట్లు క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రక్రియలో గడ్డర్లు మిల్లీమీటర్ల స్థాయిలో బేరింగ్‌లపై అమర్చాల్సి ఉంటుందన్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో, భద్రత అంశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు.ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ కూడా ఈ అంశంపై స్పందించింది. 'బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జికి సంబంధించిన గడ్డర్లు ఒరిగిపోయాయంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ తీవ్రంగా ఖండించింది. స్టీల్ బ్రిడ్జిల నిర్మాణంలో పొడవైన గడ్డర్లు జాయింట్ చేస్తారు. ఈ క్రమంలో బేరింగ్‌లపై గడ్డర్లు అనుసంధానిస్తారు. ఒక్కోసారి గడ్డర్ల జాయింట్లను విడదీసి సరిచేస్తారు. అంతే కానీ గడ్డర్లు ఒరిగిపోతున్నాయనే ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. స్టీల్ బ్రిడ్జి సురక్షితం, బలంగా ఉంది. తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది' అని వివరణ ఇచ్చారు.మరోవైపు మంగళగిరి ఎయిమ్స్ సమీపంలో పర్యావరణ శాఖ కళ్ళుకప్పి కొండలను అక్రమంగా తవ్వే స్తూ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నా రంటూ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. 'ఫోటోల్లో కనిపిస్తున్న పనులు అక్రమ తవ్వకాలు కావు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని, మంగళగిరి జాతీయ రహదారిని అనుసంధానించే అత్యంత ప్రతిష్టాత్మకమైన జు13 రోడ్డు నిర్మాణ పనులు. మంగళగిరి ఎయిమ్స్ మీదుగా అమరావతి కోర్ క్యాపిటల్‌కు వెళ్లే ఈ బృహత్తర రహదారి మార్గంలో కొండ భాగం అడ్డుగా ఉంది. ప్రయాణాన్ని సులభతరం చేయడానికి, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి ప్రభుత్వం అధికారికంగా 'హిల్ కట్టింగ్' పనులను చేపట్టింది' అన్నారు.'అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏఎణజూ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రభుత్వ మౌలిక వసతుల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల పర్యావరణ మరియు అధికారిక అనుమతులు ఉన్నాయి. నిబంధనల ప్రకారమే ఇక్కడ రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజధాని అమరావతి కనెక్టివిటీ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జు13 రహదారి అభివృద్ధి పనులను, సోషల్ మీడియాలో కొందరు అక్రమ కొండల తవ్వకం, ప్రకృతి విధ్వంసం అంటూ తప్పుడు రంగు పులిమి తప్పుదారి పట్టిస్తున్నారు. కాబట్టి ఈ ప్రచారాన్ని నమ్మవద్దు' అంటూ క్లారిటీ ఇచ్చారు.

## అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్న వైసీపీ నేతలు: దేవినేని ఉమా



**అమరావతి, మే17:** తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్లు వదిలేసి ట్విట్టర్ బాట పట్టారంటూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించి అబద్ధాలు, అస త్యాలు వండివారుస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, ట్విట్టర్‌లో పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టి మీడియా ముం దుకు వచ్చి మాట్లాడాలంటూ వారికి ఆయన చురకలు అంటించారు.ఆదివారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయులో పెట్టిందని వైసీపీపై నిప్పులు చెరిగారు. 23 నెలల్లో రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం పరిగెడుతోందని పేర్కొన్నారు.ఏపీకి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తుంటే .. వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో వైసీపీ లేదని వ్యంగ్యంగా అన్నారు. పోలవరం, ప్రజా రాజధాని అమరావతి పనులపై విషం చిమ్ముతున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. భోగాపురానికి ఎర్రబస్సు రాదన్నారు.. నేడు ఎయిర్ బస్సులు దిగబోతున్నాయని పేర్కొన్నారు. 8.8 కోట్ల మంది పేదల ఆకలిని అన్న క్యాంటీన్లు తీర్చాయని దేవినేని ఉమా గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్లు రోడ్లు వేస్తుంటే.. ఐదేళ్లు రహదార్లపై గుంతలు పూడ్చలేని మీరు రోడ్ల గురించి మాట్లాడతారా? అంటూ వైసీపీ నేతలను మాజీ మంత్రి దేవినేని ఉమా సూటిగా ప్రశ్నించారు.

## ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే లక్ష్యం:

**అమరావతి, మే 17:** రాబోయే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇందులో భాగంగానే వినియోగదారులకు భారీ ఊరటనిస్తూ యూనిట్‌కు రూపాయి చొప్పున ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. 'దేశంలో ట్రూఅప్ పేరిట ఛార్జీలు పెరుగుతుంటే.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో ట్రూడౌన్ విధానం ద్వారా విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన తప్పుడు విధానాల వల్ల విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో



సంస్కరణలు, ప్రక్షాళన చర్యల వల్ల సానుకూల ఫలితాలు వస్తున్నాయి. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పునరుద్పాదక విద్యుత్ రంగాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. సీఎం చంద్రబాబు నాయుడు.. కేంద్ర ప్రభుత్వంతో జరిపిన ప్రత్యేక సంప్రదింపుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో 20 లక్షల ప్రధానమంత్రి సూర్యఘర్ కనెక్షన్లు మంజూరయ్యాయి. అడుగులువేస్తోంది'మంత్రి పేర్కొన్నారు.

# ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దేశాల భవిష్యత్తుకు కీలకం

**అమరావతి:** ప్రపంచ టెలీకమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు. సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ స్థితిస్థాపకత దేశ భవిష్యత్తుకు అత్యంత కీలకమని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తోందని ట్వీట్ చేశారు.ఏప్రిల్ 14న 'క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలి టీస్' ప్రారంభోత్సవం తర్వాత, అమరావతి క్వాంటం వ్యాలీ ఆవిష్కరణలు, పరిశోధనలు, దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ స్థాయి క్వాంటం పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా మరో ముఖ్యమైన అడుగు వేస్తోందని వెల్లడించారు. భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన జ-ణూ, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ, కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటిదని సీఎం చంద్రబాబు తెలిపారు.అలాగే క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్?ను ఏర్పాటు



చేయనుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్ ఌ ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్స్‌పై పరిశోధనలు, పరీక్షలకు ఎంతగానో తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు.అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుంది : ఈ చొరవ 'మేక్ ఇన్ ఇండియా' సాంకేతికతలకు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాలకు మనమిచ్చే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిని ఫ్రాంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యా క్చరింగ్, డీప్-టెక్ ఆవిష్కరణలకు ఒక ప్రముఖ హబ్‌గా నిలుపుతుందని తెలిపారు.అన్నింటికంటే ముఖ్యంగా, భవిష్యత్తును శాసించే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాల నిర్మాణంలో ఆంధ్రప్రదే శ్‌కు చెందిన విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది అద్భుతమైన అవకాశాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ కీలకమైన చొరవతో ముడిపడి ఉన్న అన్ని సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్య ఉద్దేశ్యం : పూర్వం దూర ప్రాంతాల్లో నివసించే వారికి సమాచారాన్ని చేరవేయడం ఎంతో ప్రయాసతో కూడుకుని ఉండేది. అయితే కొన్ని దశాబ్దాలుగా సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. మొబైల్, ఇంటర్నెట్ వాడకం బాగా పెరిగింది. ఎక్కడి నుంచి ఎక్కడికైనా సమాచారాన్ని పంపడం, స్వీకరించడం, పంచుకోవడం సర్వసాధారణమైంది. దీని వల్ల సమయం, డబ్బు ఆదా అయ్యాయి.దేశాలు ప్రగతి పథంలో పయనించడంలోనూ సమాచార వ్యవస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి. ఇంటర్నెట్, ఇతర సమాచార సాధనాల ఉపయోగాన్ని ప్రపంచానికి తెలియజేయాలనే లక్ష్యంతో ఏటా మే 17న ప్రపంచ టెలీకమ్యూనికేషన్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. దీన్నే 'వరల్డ్ టెలీకమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే' అని కూడా అంటారు. టెలీకమ్యూనికేషన్, సమాచార వ్యవస్థలు ఆర్థిక, సామాజిక వ్యవస్థలకు అందించే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయడం ఈరోజు ముఖ్య ఉద్దేశం.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్ రూపాయి చెల్లించకుండానే 41 మెడికల్ టెస్ట్‌లు

పల్లెల్లో రోగులకు 104 సంచార వైద్యసేవలను మరింత సమర్థంగా అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే పల్లె ముం గిటకు వైద్య పరీక్షలు చేరువ చేసి, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే 104 సంచార వైద్య వాహనాలకు కొత్త రూపు ఇచ్చి 41 రకాల మెడికల్ టెస్ట్?లు చేసేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఏటా 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు చేయడం లక్ష్యం గా పెట్టుకుంది. ఇందుకోసం రూ.162.72 కోట్లు వెచ్చించనుంది. అంతేకాకుండా పేషెంట్ల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు నిర్వహించనుంది. ఇటీవలే వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు పరిపాలన ఆమోదం, నిర్వహణ మార్గదర్శకాలు జారీకి కేబినెట్ అనుమతిచ్చింది. దీంతో




ప్రాజెక్టు అమలుకు మార్గం సుగమమైంది. ఈ ల్యాబ్ దయాగ్నస్టిక్ సేవలను పల్నాడు, కృష్ణా జిల్లాల్లో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఇవి సత్ఫలితాలు ఇవ్వడంతో చిత్తూరు జిల్లా కుప్పంలో అమల్లోకి తెచ్చారు. త్వరలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఈ సేవలు అందుబాటులోకి తెస్తారు.: ఆంధ్రప్రదేశ్?లో 104 మొబైల్ మెడికల్ యూనిట్లు (ఎంఎంయూ) 936 ఉన్నాయి. వీటిలో 904 వాహనాలు క్షేత్రస్థాయిలో వినియోగించనున్నారు. మిగిలిన 32ను అత్యవసర పరిస్థితుల్లో తిప్పేందుకు సిద్ధంగా ఉంచారు. వీటిని కొత్త హంగులతో అందు బాటులోకి తెస్తారు. ఇప్పటికే ఆరోగ్య రథం పేరుతో కొన్ని వాహనాలు నమూనాగా సిద్ధం చేశారు.ఇప్పటివరకు ఒక్కో 104 వాహనం నెలలో ఒక్కో ఊరిని రెండుసార్లు సందర్శి స్తోంది. ఈ లెక్కన నెలకు 12 గ్రామాల్లో సేవలు అందిస్తోంది. దీంతో ఒక గ్రామంలో నెలలో 60 నుంచి 80 మందికి మాత్రమే పరీక్షలు చేయడానికి వీలవుతోంది. దీంతో అందరికీ వైద్యసేవలు సాధ్యపడడం లేదు. ఫలితంగా మిగిలినవారంతా ఆసుపత్రుల ను ఆశ్రయించక తప్పడంలేదు. ఈ పరిస్థితులన్నింటిని చక్కదిద్ది అందరికీ వైద్యసేవలు అందించేలా సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది.80 రకాల మందులు - 41 రకాల పరీక్షలు : ఒక్కో 104 వాహనంలో 41 రకాల టెస్ట్‌లు చేస్తారు. 80 రకాల మందులు అందుబాటులో ఉంచుతారు. సంపూర్ణ రక్త పరీక్ష (సీబీపీ)కి సంబంధించిన 22 పరీక్షలు, బయో కెమిస్ట్రీకి సంబంధించిన 19 పరీక్షలు అందుబాటులోకి తెస్తారు.సెల్‌ఫోన్‌లో ఆరోగ్య పరీక్షల ఫలితాలు : కొత్త విధానంలో ఒక మొబైల్ మెడికల్ యూనిట్ (ఎంఎంయూ) రోజుకు 20 నమూనాలు సేకరించాలి. వైద్య బృందంతోపాటు, ల్యాబ్ టెక్నీషియన్లను పంపి ఇళ్ల దగ్గరే వైద్య పరీక్షలు చేస్తారు. అక్కడే నమూనాలు సేకరించి పరీక్షించి సాయంత్రానికి ఫలితాలను మొబైల్ ద్వారా రోగులకు అందిస్తారు. అంతేకాక ప్రతి ఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య ఖాతాలు తెరుస్తారు. వారి ఆరోగ్య స్థితిని ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు నిర్వహణ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు.

## పాలకొల్లులో తాగునీటి ఎద్దడి.. అధికారులపై మంత్రి సీరియస్

**భీమవరం, మే 17:** పాలకొల్లు పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నేపథ్యంలో ఉన్నతాధికారులపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై ఆయన మండిపడ్డారు. ఆదివారం ఉదయం మున్సిపల్ వాటర్ వర్క్సకు వెళ్లి తాగునీటి చెరువుల్లో నీటి పరిమాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. చెరువుల్లో ప్రస్తుత నీటి పరిమాణం.. ఇంకా ఎన్ని రోజుల వరకు సరఫరా చేయవచ్చో మంత్రి నిమ్మల రామానాయుడు అంచనా వేశారు.రానున్న రోజుల్లో ప్రజలకు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. మరో వైపు యుద్ధ



ప్రాతిపదికన బోరు బావి తవ్వకాలు చేయాలని అధికారులకు మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంచినీటి చెరువు వద్దే ఉంటూ ప్రజలకు తాగు నీటి అవసరాలు తీర్చేందుకు వాటర్ వర్క్స ఉద్యోగులకు ఆయన అప్పటికప్పుడు కీలక ఆదేశాలు ఇస్తున్నారు.

## హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తాం



**విశాఖపట్నం (గాజువాక), మే 17 :** మహానాడు రద్దుపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలతో ఇంధన వనరులు ఆదా చేసుకునే నేపథ్యంలో భాగంగా నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. (ఆదివారం) విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ ఆలోచనతో, సీఎం చంద్రబాబు ఏకీభవిస్తూ మహానాడును రద్దు చేశారని వెల్లడించారు. కోవిడ్ లాంటి సమయంలో వర్చువల్ మహానాడును ఏర్పాటు చేశామని ప్రస్తావించారు.ఇప్పుడు మహానాడు కార్యక్రమానికి రూ.5 నుంచి రూ.10 కోట్లు ఖర్చుతో కూడుకున్న విషయమని, అలాగే దాదాపుగా పదివేల వాహనాలు మహానాడుకు చేరుకుంటాయని చెప్పుకొచ్చారు. ఇంధన వనరులు ఆదా చేసుకోవడం కోసం ప్రతి నియోజకవర్గంలో హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహిస్తామని వివరించారు. 1848 భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రాంగణంలో పార్టీకి చెందిన 68 మంది సీనియర్ నేతలతో కూడిన బృందం మహానాడు సందర్భంగా దిశానిర్దేశం చేస్తారని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పట్టువదలని విక్రమార్కుడిలా కృషితమిళనాడును కాదని ఏపీకి యుద్ధ విమానాల ప్రాజెక్టు

**శ్రీసత్యసాయి జిల్లా :** అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు తమిళనాడును కాదని ఏపీకి ఎలా వచ్చింది? రాష్ట్ర ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానం ఈ ప్రాజెక్టు రావడానికి ఎలా దోహదపడింది? అన్నింటికంటే మించి సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు కోసం తీసుకున్న శ్రద్ధ ఎలాంటిదో తెలుసుకోవాలని ఉందా? అయితే ఈకథనం చూడాల్సిందే. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి వద్ద శుక్రవారం శంకుస్థాపన చేసిన ఏఎంసీఏ ప్రాజెక్టును పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన తమిళనాడులోని హోసూరు వద్ద ఏర్పాటు చేయాలని తమిళనాడు ప్రభుత్వం 3 ఏళ్లుగా కేంద్రాన్ని కోరుతోంది. సకల సౌకర్యాలున్న హోసూరులో పెడితే అన్నీ వసతులు కల్పిస్తా మంది విలువైన భూములున్న ఆ ప్రాంతంలో 100 ఎకరాలు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకొచ్చింది. దీంతో ప్రాజెక్టు హోసూరులోనే ఏర్పాటు అవుతుందని అంతా భావించారు. కట్ చేస్తే తన ప్రత్యేక చొరవతో కేంద్రాన్ని ఒప్పించిన చంద్రబాబు నెల రోజుల్లోనే




ప్రక్రియలన్నీ పూర్తి చేయించి శంకుస్థాపన చేయించారు. ఎంతో పట్టుదలతో సాగిన కృషికి, రాష్ట్ర ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ ప్రాజెక్టు చక్కటి నిదర్శనం.సీఎం చంద్రబాబు మాత్రం ఆ ప్రాజెక్టును ఏపీకి రప్పించాలని లక్ష్యంగా పెట్టుకొని పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేశారు. ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లను కలసి రాయలసీమలో ఏర్పాటు చేయాలని కోరారు. గట్టిగా ప్రయత్నం చేస్తూనే విషయం బయటకు పొక్కకుండా ప్రభుత్వం గోప్యత పాటించింది. రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న చొరవ, సీఎం వ్యక్తిగత శ్రద్ధ, వనరులు, వ్యూహాత్మక, భౌగోళిక ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని రక్షణశాఖ పుట్టపర్తికే ఓటేసింది.ప్రక్రియలన్నీ ఒక్క నెలలోనే పూర్తి: హోసూరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరపాలక సంస్థ. ఆటోమొబైల్, మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో అనేక దిగ్గజ కంపెనీలు, పరిశ్రమలు అక్కడ ఉన్నాయి. పేరుకు తమిళనాడులోని ప్రాంతమైనా బెంగళూరులో ఉన్నట్లే ఉంటుంది. హోసూర్ దగ్గర్లో ఐటీ సెజ్ ఏర్పాటు ప్రతిపాదనా ఉంది. జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ ఉంది. బెంగళూరులోని కెంపెగౌడ విమానాశ్రయం 75 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా హోసూరులో మరొకటి నిర్మించాలని తమిళనాడు ప్రభుత్వం చూస్తోంది. తేలికపాటి యుద్ధ విమానాల డిజైన్, అభివృద్ధికి నోడల్ ఏజెన్సీగా ఉన్న ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ హోసూరు నుంచి 40 కి.మీ.ల దూరంలో ఉంది. ఏఎంసీఏ ప్రాజెక్టుని డీఆర్‌డీఓ, ఏడీఏ పర్యవేక్షిస్తున్నాయి. ఇన్ని అనుకూలతలున్నప్పటికీ రక్షణశాఖ ఆ ప్రాజెక్టు ఏర్పాటుకు పుట్టపర్తినే ఎంచుకుంది.కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపాక మిగతా ప్రక్రియలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క నెలలోనే పూర్తి చేసింది. ఏప్రిల్ 9న రక్షణశాఖతో చర్చలు, 20న రక్షణశాఖ ప్రతిపాదనలు అడగడం, 24న వాటిని పంపడం, 28న కేంద్రం అంగీకారం, 29న స్థల పరిశీలన, 30న రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం అన్నీ చకచకా జరిగిపోయాయి. మే 15న శంకుస్థాపన జరిగిపోయింది. ఏఎంసీఏ ప్రాజెక్టు తమిళనాడును కాదని ఏపీకి రావడంపై ఆ రాష్ట్రంలో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

సోమవారం ,
మే 18, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ



## చరణ్ పక్కన ఆమె చిన్నపిల్లలా అనిపించింది.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. ఈ సినిమా కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఉప్పెన సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. తొలి సినిమా ఉప్పెన సినిమాతో బుచ్చిబాబు సంచలన విజయాన్ని అందుకున్నాడు. అదే సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు. ఉప్పెన తర్వాత చాలా కాలం గ్యాప్ తీసుకున్న బుచ్చిబాబు పెద్ది సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ఈ సినిమాలో రామ్ చరణ్ డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఊర మాస్ గెటప్ లో చరణ్ కనిపించనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇక ఈ సినిమాలో చరణ్ కు జోడీగా జాన్వికపూర్ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా పెద్ది సినిమా ప్రమోషన్స్ లో భాగంగా దర్శకుడు బుచ్చిబాబు ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కంటే ముందే మరో భామను సంప్రదించారట. దీని గురినిక్ బుచ్చిబాబు మాట్లాడారు. నేను మొదట 'అచ్చియమ్మ' పాత్రను జాన్వీ కపూర్ చెల్లి ఖుషీ కపూర్‌కు వినిపించాను. కానీ, ఆమెను పర్సనల్‌గా చూసిన తర్వాత ఈ క్యారెక్టర్‌కు ఆమె చాలా చిన్న పిల్లలా అనిపించింది" దాంతో ఆమె అక్క జాన్వీని హీరోయిన్ గా ఎంపిక చేశా.. ఒకే ఇంట్లో ఉంటూ చెల్లిని వద్దని, అక్కకు కథ చెప్పాల్సి రావడం నాకు చాలా ఇబ్బందిగా అనిపించింది. ఒకవేళ ఖుషీ ఫీల్ అయ్యిందా అని జాన్వీని అడిగాను అని బుచ్చిబాబు తెలిపారు.

## నాకు ఇష్టమైన నటుడు అతడే



దర్శకుడు హను రాఘవపూడి నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై తన ప్రశంసలను కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్ ను "సునామీ" వంటి నటుడు అని అన్నారు. ఆయనతో ఇప్పటివరకు సినిమా చేయకపోవడానికి ప్రధాన కారణం సరైన కథ కుదరకపోవడమేనని వెల్లడించారు. జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి పనిచేయాలని తనకు చాలా ఆసక్తి ఉందని, ఆయనతో అప్పుడప్పుడూ కలుస్తూ ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు కథ చర్చల దశకు రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజయవంతమైన తర్వాత జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్లో తమ కాంబినేషన్ పై ఆసక్తి విపరీతంగా పెరిగిందని హను రాఘవపూడి అంగీకరించారు. "హను గారు స్టేట్మెంట్లు ఇస్తాడు కానీ మా హీరోకి కథ చెప్పడండి" అని అభిమానులు తనను ప్రశ్నించినట్లు చెప్పారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ ఎంతో బిజీగా ఉన్నారని కూడా హను తెలిపారు. సీతారామం సినిమా విజచారు. జూనియర్ ఎన్టీఆర్ ఒక నటుడిగా పూర్తి భిన్నమైన స్థాయిలో ఉన్నారని, ఆయన సామర్థ్యం భౌతికం లేదా స్టార్ డమ్ కు సంబంధించినది కాదని స్పష్టం చేశారు.జూనియర్ ఎన్టీఆర్ ఆయన అని ప్రశ్నించారు. పురాణం, జానపదం, యాక్షన్, వినోదం, కామెడీ వంటి అన్ని రకాల పాత్రలను చేయగలడని అన్నారు. దివంగత నటుడు ఎన్టీ హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు. అద్భుతమైన సమతుల్యతతో డైలాగులను చెప్పగలిగే అతి తక్కువ మంది హీరోలలో జూనియర్ ఎన్టీఆర్ ఒకరని ప్రశంసించారు. వేటూరి కూడా జూనియర్ ఎన్టీఆర్ ఫోనెటిక్స్ బాగా పలుకుతాడని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తనకు జూనియర్ ఎన్టీఆర్ తో చేయాలనిపించిన కథలు, ఆలోచనలు చాలా ఉన్నాయని, అయితే అవి కేవలం ఆలోచనల దశలోనే ఉన్నాయని, పూర్తి స్క్రిప్ట్ గా మారలేదని హను రాఘవపూడి వెల్లడించారు. ప్రస్తుతానికి వాటిని ఇంకా ఆలోచించలేదని పేర్కొన్నారు.

## హీరోయిన్ ఫోటోకు నెటిజన్ ఛండాలపు కామెంట్.



సోషల్ మీడియా ద్వారా చాలా మంది నటీనటులు ఎన్నో వేధింపులు, ట్రోల్స్ ఎదుర్కొంటు ఉంటారు. సోషల్ మీడియా వల్ల ఎంత లాభం ఉంటుందో అంతే నష్టం కూడా ఉంటుంది. ఒక్క చిన్న తప్పు చేసిన, నోరు జారి చిన్న కామెంట్ చేసినా.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తుంటారు. అలాగే కొంతమంది సినీ తారలు కావాలనే ట్రోల్ చేస్తూ ఉంటారు. ఏది ఏమైనా సినీ సెలబ్రటీలకు సోషల్ మీడియా ద్వారా ఎంత లాభం ఉంటుందో అంతే నష్టం కూడా ఉంటుంది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో వచ్చే నెగిటివ్ కామెంట్స్ పై చాలా మంది తారలు స్పందించిన విషయం తెలిసిందే.. కొంతమంది ఘాటుగా రియాక్ట్ అయితే మరికొంతమంది అలాంటివి పట్టించుకోము అని స్టేట్మెంట్ ఇస్తుంటారు. ఇదిలా ఉంటే తాజాగా ఓ హీరోయిన్ పై ఓ నెటిజన్ దారుణమైన కామెంట్ చేశాడు .చైత్ర జే ఆచార్ గురించి తెలిసే ఉంటుంది. తన నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ అందాల తార. సప్తసాగరాలు దాటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. అలాగే సిద్ధార్థ్ తమిళ మూవీ '3దీఎఖ' ద్వారా గుర్తింపు తెచ్చుకుంది చైత్ర జే ఆచార్. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది చైత్ర జే ఆచార్. కాగా ఈ అమ్మడు సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇన్ స్టా గ్రామ్ లో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేస్తుంటుంది.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన హాట్ ఫోటోల పై ఓ నెటిజన్ అసభ్యకరమైన కామెంట్ చేశాడు. నువ్వు హీరోయిన్‌వా లేక సెలి వర్కర్‌వా? పద్ధతిగా ప్రవర్తించడం నేర్చుకో అంటూ ఈ అమ్మడి ఫోటోలకు కామెంట్ చేశాడు. పైగా అతను కామెంట్ చేసిన ప్రొఫైల్ లో పోలీస్ డ్రస్ వేసుకోండి డిపి పెట్టాడు. దాంతో అతని కామెంట్‌ను స్క్రీన్‌షాట్ తీసి, బెంగళూరు సిటీ పోలీస్ అధికారిక హ్యాండిల్‌కు ట్యాగ్ చేసింది చైత్ర ఆచార్. "గౌరవనీయులైన బెంగళూరు సిటీ పోలీస్.. ఈ అకౌంట్ మీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వ్యక్తిదే అనుకుంటా.. దయచేసి ఇతనికి మీరే సమాధానం చెప్పండి" అని చైత్ర రాసుకొచ్చారు. దాంతో పోలీసులు విచారణ చేపట్టారు.

## రెండు రోజుల్లో స్టోరీ రాసా..! కట్ చేస్తే సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది.



దర్శకుడు వి.వి. వినాయక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ యాక్షన్ సినిమాలకు వినాయక్ పెట్టింది పేరు. ఆయన సినిమా వస్తుందంటే చాలు ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొంటాయి. ఒకానొక సమయంలో భారీ హిట్స్ అందుకున్న వి.వి. వినాయక్ ప్రస్తుతం సినిమాలు తగ్గించారు. చివరిగా బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తో హిందీలో ఛత్రపతి సినిమాను రీమేక్ చేశారు. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. ఇక ఇప్పుడు ఆయన తిరిగి సినిమాలు చేస్తూ బిజీ అవ్వాలని చూస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వి.వి. వినాయక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా జూ. ఎన్టీఆర్ తో ఆయన తెరకెక్కించిన ఆది సినిమా గురించి అనేక ఆసక్తికర, అంతగా తెలియని విషయాలను పంచుకున్నారు.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..వి.వి. వినాయక్ మాట్లాడుతూ.. ఆది సినిమా ఆకస్మికంగా ప్రారంభమైంది. చెప్పాలని ఉంది సినిమా షూటింగ్ నిమిత్తం వినాయక్ తన బృందంతో కలిసి స్విట్జర్లాండ్‌కు వెళ్లారట. అక్కడ అనూహ్యంగా జూ. ఎన్టీఆర్ ను కలవడం జరిగింది. అప్పటికే వినాయక్ వద్ద వేరే కథ సిద్ధంగా ఉన్నప్పటికీ, తన స్నేహితుడు జూ. ఎన్టీఆర్ కు వినాయక్ ఒక మంచి కథ చెప్పాలని కోరాడట. తారక్ ఆ కథ వినడానికి అంగీకరించారు. అయితే, కథా చర్చల మధ్యలో తారక్ స్నేహితుడు కొడాలి నాని అనూహ్యంగా అక్కడకు వచ్చి, జూ. ఎన్టీఆర్ పక్కన నిలబడి మాకు మాస్ కథ కావాలి అని వినాయక్‌ను కోరారట. కొడాలి నాని కోరడంతో వినాయక్ కేవలం రెండు రోజుల్లోనే "ఆది" సినిమా కథను రాశారట. ఆ సమయంలో "ప్రూవ్ చేసుకోవాలనే కసి" తప్ప మరే ఇతర ఆలోచనలు లేవని వినాయక్ గుర్తు చేసుకున్నారు.ఏంటి భయ్యా.. ఈ సిరీస్ ఇలా ఉంది..!! ఓటీటీని ఊపేస్తోంది.. ఎక్కడ చూడొచ్చంటే జూ. ఎన్టీఆర్ సామర్థ్యంపై వినాయక్‌కు మొదటి నుంచి నమ్మకం ఉండేది. తారక్ మొదటి చిత్రం "నిన్ను చూడాలని" విడుదలైనప్పుడు ఆయనకు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. రామోజీరావు గారు ఈ సినిమాను థియేటర్ కు తీసుకెళ్లి చూపించారని వినాయక్ తెలిపారు. నిన్ను చూడాలని క్లైమాక్స్ సన్నివేశంలో తారక్‌ను పొడిచిన తర్వాత, ఆయన "ఏయ్!" అని మాస్‌గా అరుస్తాడు. ఆ సన్నివేశం వినాయక్‌ను బాగా ఆకట్టుకుందట. "అలాంటి మాస్ ఎమోషన్ చూసిన తర్వాత, తారక్‌తో ఒక పెద్ద సినిమా చేయవచ్చని నాకు అనిపించింది," అని వినాయక్ పేర్కొన్నారు. అప్పటికి తారక్ కేవలం "రామాయణం" లాంటి బాలనటుడి పాత్రలు మాత్రమే చేసి ఉండటంతో, యాక్షన్ హీరోగా ఆయన ఎలా ఉంటారో ఎవరికీ అంచనా అందలేదని వినాయక్ అన్నారు. జూ. ఎన్టీఆర్ "స్టూడెంట్ నెం. 1" సినిమాతో భారీ విజయం సాధించిన తర్వాత "ఆది" వచ్చింది. ఈ సినిమాతో ఆయన మాస్ యాక్షన్ హీరోగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని వివి వినాయక్ చెప్పుకొచ్చారు.

## ఆహా ఓటీటీ 'సర్కార్' గేమ్ షోలో ఐపీఎల్ సందడి

ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా దూసుకుపోతుంది. సూపర్ హిట్ సినిమాలు, ఆకట్టుకునే వెబ్ సిరీస్ లు, అదిరిపోయే టాక్ షోలతో ఆహా అభిమానులను అలరిస్తుంది. ఇక ఐపీఎల్ సందడి, ఫన్ తో ఆహా ఓటీటీ పాపులర్ గేమ్ షో 'సర్కార్' ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. సర్కార్ గేమ్ షోలో క్రికెట్ నేపథ్య ఎపిసోడ్ లో ప్రముఖ మాజీ ఇండియన్ ప్లేయర్స్ ఎంఎస్ కే ప్రసాద్ ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ కృష్ణ, కౌషిక్ ఎన్ సీ, విద్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంఎస్ కే ప్రసాద్ క్రికెట్ అనుభవాలు, ఐపీఎల్ కు ఆయన చేసిన కామెంటరీ స్టైల్ వంటి అంశాలపై మాట్లాడుతూ ఫన్నీగా ఎపిసోడ్ సాగింది.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..బీసీసీఐ మాజీ చీఫ్ సెలెక్టర్ గా పనిచేసిన ఎంఎస్ కే ప్రసాద్ తన క్రికెట్ కెరీర్ లోని ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నారు. చీఫ్ సెలెక్టర్ గా ధోని, సచిన్, విరాట్ కొహ్లీ వంటి లెజెండరీ క్రికెటర్స్ తో తనకున్న అనుబంధం, మ్యాచ్ ల సందర్భంగా మనకు తెలియని సందర్భాలను వెల్లడించారు.




## స్టార్ హీరో సినిమాలో ఎన్టీఆర్ గెస్ట్ రోల్



సాధారణంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎప్పుడూ రకరకాల గాసిప్స్, క్రేజీ కాంబినేషన్ల గురించిన వార్తలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి. తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో విపరీతమైన హల్‌చల్ సృష్టిస్తున్న ఒక వార్త నందమూరి, మాస్ మహారాజా అభిమానులను ఎంతగానో ఆకర్షిస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి' (=77). ఇదివరకే ఈ మూవీపై అధికారిక ప్రకటన వచ్చింది.ఈ సినిమాకు సంబంధించిన ఒక సంచలన గాసిప్ ఇప్పుడు టాలీవుడ్ 'గాసిప్ గ్యారేజ్'లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో అత్యంత కీలకమైన, దైవిక ప్రాధాన్యత కలిగిన అయ్యప్ప స్వామి పాత్రలో గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ (చీ=) గెస్ట్ రోల్‌లో కనిపించబోతున్నారనే ప్రచారం గట్టిగా సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. కానీ ఫిల్మ్ వర్గాల్లో ఈ న్యూస్ మాత్రం హల్చల్ చేస్తుంది. ఇటీవలే విడుదలైన 'ఇరుముడి' ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది.ఈ సినిమాకు సంబంధించిన ఒక సంచలన గాసిప్ ఇప్పుడు టాలీవుడ్ 'గాసిప్ గ్యారేజ్'లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో అత్యంత కీలకమైన, దైవిక ప్రాధాన్యత కలిగిన అయ్యప్ప స్వామి పాత్రలో గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ (చీ=) గెస్ట్ రోల్‌లో కనిపించబోతున్నారనే ప్రచారం గట్టిగా సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. కానీ ఫిల్మ్ వర్గాల్లో ఈ న్యూస్ మాత్రం హల్చల్ చేస్తుంది. ఇటీవలే విడుదలైన 'ఇరుముడి' ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. రవితేజ ఇందులో నల్లటి దుస్తులు ధరించి, మెడలో మాల వేసుకుని భక్తిభావంతో ఉన్న ఒక పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తుడిగా (స్వామి మాలధారిగా) కనిపిస్తున్నారు. ఒకవైపు భక్తి, మరోవైపు తండ్రి-కూతుళ్ల మధ్య సాగే ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమాను శివ నిర్వాణ మలుస్తున్నారు. కథ ప్రకారం చిత్రంలో ఒక ప్రత్యేక సన్నివేశంలో గానీ, లేదా క్లైమాక్స్ వైపు వెళ్లే క్రమంలో గానీ అయ్యప్ప స్వామి వారి దివ్య రూపం లేదా దైవికమైన ఎపిసోడ్ ఒకటి ఉంటుందని తెలుస్తోంది. ఈ పాత్ర కేవలం కొన్ని నిమిషాల పాటే ఉన్నప్పటికీ, సినిమా మొత్తాన్ని ఒక ఊపు ఊపేసేలా ఎంతో పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారట.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com